


మీ సంకల్పం లేకపోతే అది ఫలిం చదు. ఏదైనా ఫలించాలంటే, మీకు సంకల్పం మరియు ఏకాగ్రత ఉం డాలి. అప్పుడే అది వ్యక్తమవు తుంది. ఇతరుల బాధలో వారితో జాలిపడకండి. మీరు వారి భావా లను మరింత బలపరుస్తారు, దాని వల్ల ఆత్మజాలి పుడుతుంది. ఆత్మ జాలి అనేది ఎవరికైనా రాగల అ త్యంత ఘోరమైన వ్యాధి. కేవలం కరుణ, ప్రేమతో వారితో ఉండండి.

- గురుదేవ్ శ్రీ శ్రీ రవి శంకర్ జీ


www.prajadeevena.com

# ప్రజా దీవెన

సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

నల్లగొండ | సంపుటి : 11 | సంచిక : 228 | శనివారం | 20 జూన్ 2026 | పేజీలు : 04 వెల ₹5


## విద్యా విధానంలో

# విప్లవాత్మక మార్పులు





### నాణ్యమైన విద్యతో పాటు వసతి సౌకర్యాలు

### తెలంగాణలో విద్యావిధానంలో విప్లవాత్మక మార్పులు

### ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి

### విద్యార్థులకు యంగ్ ఇండియా స్కూల్ కిట్స్ అందచేత

### విద్యామంత్రిగా తానే నిరంతర పర్యవేక్షణ

### ఎల్బీ స్టేడియం కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** దేశ బవిష్యత్ పాఠశాలల్లోనే ఉందని గ్రహించి, అందుకు అనుగుణంగా తెలంగాణ విద్యావిధానంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కార్పోరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చి దిద్దుతున్నామని అన్నారు. పేదలు ఆత్మన్యూన తకు లోనుకకాకుండా వారి పిల్లలకు కూడా ప్రైవేట్ తరహా విద్యను అందిస్తున్నామని అన్నారు. అందుకోసం విద్యార్థులు ఆత్మగౌరవంతో పాఠశాలకు వెళ్లేందుకు

మిగతా 2 లో



## 'మూసీ' కి పచ్చజెండా

### అనుమతులు ఇస్తూ రక్షణ శాఖ ఉత్తర్వులు జారీ

రూ.533.42 కోట్ల విలువైన 83.81 ఎకరాల డిఫెన్స్ భూమి అప్పగింత

అనుమతులపై సిఎం రేవంత్ రెడ్డి హర్షం

కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు కృతజ్ఞతలు

02

# రియల్ మాఫియా లీడర్‌గా రేవంత్

ఎన్నికల హామీలను విస్మరించిన కాంగ్రెస్

కెసిఆర్‌ను తిట్టడమే పనిగా పాలన సాగిస్తున్నారు

మల్కాజిగిరి కార్యకర్తల సమావేశంలో కెటిఆర్ విమర్శలు

03

రేవంత్ రెడ్డి అబద్దాలు చెప్పి, మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. మల్కాజ్‌గిరి నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.



### కేంద్రం నిర్ణయం మేరకే కొంటే మీరెందుకు ?

కాంగ్రెస్‌ది రైతు వ్యతిరేక విశ్వాస ఘాతక ప్రభుత్వం

రాహుల్ జన్మదినం రోజే రైతు డిక్లరేషన్‌కు చెల్లుచీటీ

రైతులపై విషం కక్కిన సిఎం రేవంత్ రెడ్డి

రెండు బస్తాల యూరియాతో మిర్చి రైతులు ఏం కాను

మీడియా సమావేశంలో ప్రభుత్వంపై హరీష్ విమర్శలు



## మణికొండలో జనసేన కార్యాలయం ప్రారంభం

### మణికొండ మల్కం చెరువు సమీపంలో కొత్త ఆఫీస్

### జెండా ఎగురేసి ప్రారంభించిన జనసేనాని పవన్ కళ్యాణ్

హైదరాబాద్‌లో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం అయ్యింది. పార్టీ అధినేత, ఎపి డిప్యూటి సిఎం÷- పవన్ కళ్యాణ్ కార్యాలయాన్ని ప్రారంభించారు. హైదరాబాద్‌లోని మణికొండ మల్కం చెరువు సమీపంలో నూతనంగా నిర్మించిన జనసేన తెలంగాణ రాష్ట్ర కార్యాలయం శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలతో అధికారికంగా ప్రారంభమైంది.



02



## 'విద్య'కు వాట్సప్ సేవలు

18 లక్షల మందికి పైగా విద్యార్థులు, తల్లిదండ్రులకు సమాచారం

విద్యాశాఖ, మీసేవ నేతృత్వంలో వినూత్న కార్యక్రమం

డిజిటల్ మస్కట్‌గా పాలపిట్టతో సమాచార వ్యాప్తి

02



02

## ధాన్యం నిల్వవ్యవస్థ నిర్దిష్టంగా ఆధునీకరణ

ధాన్యం నిల్వ వ్యవస్థ ఆధునీకరణకు చర్యలు

ప్రస్తుత కొనుగోలు వ్యవస్థ కొనసాగుతుంది.

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



03

## సింగరేణికి నాణ్యమైన యంత్రాలవ్వాలి

సింగరేణి సమస్యలు పరిష్కరించాలి

బాయిబాట కార్యక్రమానికి శ్రీధర్ బాబు ఆటంకాలు

టీఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత విమర్శలు

# విద్యా విధానంలో విప్లవాత్మక మార్పులు

మొదటి పేజీ తరువాయి

ఎడ్యుకేషన్ కిట్లను పంపిణీ చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విద్యపై నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నామని చెప్పారు. అందుకోసం విద్యాశాఖను తానే స్వయంగా నిర్వహిస్తున్నానని చెప్పారు. నగరంలోని ఎల్బీ స్టేడియంలో యంగ్ ఇండియా ఎడ్యుకేషన్ కిట్ల పంపిణీని గవర్నర్ శివప్రతాప్ శుక్లాతో కలిసి సీఎం ప్రారంభించారు. గురుకుల పాఠశాల విద్యార్థులకు 22 వస్తువులతో కిట్లు అందించారు. వసతి గృహ విద్యార్థులకు 10, పాఠశాల విద్యార్థులకు 7 వస్తువులతో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో రేవంత్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణ భాషా ప్రయుక్తరాష్ట్రంగానో, పాలనా సౌలభ్యం కోసమో ఏర్పడింది కాదని ఈసందర్భంగా అన్నారు. 60 ఏళ్ల సుదీర్ఘ పోరాటం, విద్యార్థుల ఆత్మబలిదానాలతో ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైంది. తెలంగాణ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు, ఉపాధి కోసం ఎంతోమంది త్యాగాలు చేశారు. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లో ఉంది.. వాటిని పునరుద్ధరించాలన్నదే తన సంకల్పమని అన్నారు. విద్యాశాఖను గతంలో విధ్వంసం చేశారు. గత పాలకుల అరాచకంతో రాష్ట్రానికి వందేళ్ల నష్టం జరిగింది. తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ రూపొందించి ప్రక్షాళన చేపట్టాం అని వివరించారు. విధ్వంసమైన విద్యాశాఖను వికాసం వైపు నడిపించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికోసం బడ్జెట్‌లో 8.5 శాతం నిధులు కేటాయించాం. వెనుకబడిన తరగతుల విద్యార్థుల కోసం రూ.26,600 కోట్లు ఖర్చు చేస్తున్నాం. వీటిని భావితరాల భవిష్యత్తును నిర్ణయించే పెట్టుబడులుగా భావిస్తున్నాం. ఆరుట్లలోని తెలంగాణ పబ్లిక్ స్కూల్‌లో నో అడ్మిషన్ బోర్డు పెట్టారు. ప్రభుత్వ స్కూళ్లలో ఇలా బోర్డు పెట్టే పరిస్థితి వస్తుందని ఎవరూ ఊహించి ఉండరని అన్నారు. ఉద్యోగులకు జీతాల మాదిరిగానే ప్రతినెలా ఒకటో తేదీన విద్యార్థులకు కాస్మోటిక్ ఛార్జీలు చెల్లిస్తున్నామని రేవంత్‌రెడ్డి అన్నారు. గతంలో హాస్టల్ విద్యార్థులకు ఈ ఛార్జీలు పెంచలేదని, తాము అధికారంలోకి వచ్చాక పెంచామని అన్నారు. ఈ



కార్యక్రమంలో గవర్నర్‌తో పాటు మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## అట్టహాసంగా యంగ్ ఇండియా వెల్‌కమ్ కిట్ల పంపిణీ

ఎల్బీ స్టేడియంలో యంగ్ ఇండియా వెల్కమ్ కిట్స్ పంపిణీ, డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులతో డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించడంతో పాటు కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. తెలంగాణ వ్యాప్తంగా రూ.50.73కోట్లతో క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధికి సీఎం రేవంత్ శ్రీకారం చుట్టారు. అందులో రూ.36.65కోట్లతో వివిధ జిల్లాల్లో మినీ స్టేడియాల నిర్మాణం, క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధికి శంకుస్థాపన చేశారు. రూ.14.08కోట్లతో గచ్చిబౌలి, ఎల్బీ స్టేడియాల్లో బాలబాలికల క్రీడా శిక్షణకు వివిధ అకాడమీలను రేవంత్ ప్రారంభించారు. రూ.10కోట్లతో రంగారెడ్డి జిల్లా కొందుర్గ్‌లో మినీ స్టేడియం నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. రూ.10కోట్లతో సంగారెడ్డిలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్టేడియం ఆధునికీకరణకు కొబ్బరికాయ కొట్టారు. అలాగే రూ.4కోట్లతో నారాయణపేట్ జిల్లా నర్వలో మినీ స్టేడియం నిర్మాణానికి భూమిపూజ చేశారు. రూ.4కోట్లతో వనపర్తి జిల్లా ఆత్మకూర్‌లో మల్టీ పర్పస్ స్టేడియం, కబడ్డీ, వాలీబాల్, ఖోఖో కోర్టుల నిర్మాణం, క్రికెట్ గ్రౌండ్, వాకింగ్ ట్రాక్ అభివృద్ధికి శంకుస్థాపన చేశారు. అలాగే రూ.3.50కోట్లతో కామారెడ్డి జిల్లా గాంధారి, రూ.2.65కోట్లతో మెదక్ జిల్లా నర్సాపూర్‌లో మినీ స్టేడియాలకు భూమిపూజ చేశారు. రూ.2.50కోట్లతో నారాయణపేట్ జిల్లా మక్తల్ మండలం ఉట్కూరులో వాలీబాల్, కబడ్డీ కోర్టుల నిర్మాణానికీ కొబ్బరికాయ కొట్టారు సీఎం రేవంత్. రూ.5.70 కోట్లతో బాలికల కోసం హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో ఏర్పాటు చేసిన ఈఎఈం తెలంగాణ టాలెంట్ అకాడమీ ప్రారంభం చేశారు. రూ.5.70 కోట్లతో బాలుర కోసం గచ్చిబౌలి స్టేడియంలో ఏర్పాటు చేసిన ఈఎఈం తెలంగాణ టాలెంట్ అకాడమీ ప్రారంభించారు. రూ.35.95 లక్షలతో బాలికల కోసం గచ్చిబౌలి స్టేడియంలో ఏర్పాటు చేసిన అథ్లెటిక్స్ అకాడమీ ప్రారంభం అయ్యింది. రూ.35.94 లక్షలతో బాలుర కోసం గచ్చిబౌలి స్టేడియంలో ఏర్పాటు చేసిన అథ్లెటిక్స్ అకాడమీ ప్రారంభం చేశారు. రూ.44.50 లక్షలతో బాలికల కోసం గచ్చిబౌలి స్టేడియంలో ఏర్పాటు చేసిన హాకీ అకాడమీ ప్రారంభం చేశారు. రూ.44.50 లక్షలతో బాలుర కోసం గచ్చిబౌలి స్టేడియంలో ఏర్పాటు చేసిన హాకీ అకాడమీ ప్రారంభం అయ్యింది. రూ.58.50 లక్షలతో బాలుర కోసం ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఫుట్ బాల్ అకాడమీ ప్రారంభం చేశారు. రూ.49 లక్షలతో బాలుర కోసం ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన హ్యాండ్ బాల్ అకాడమీ ప్రారంభం అయ్యింది. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. మరోవైపు గురుకుల విద్యార్థులకు 22 రకాల వస్తువులు, హాస్టల్ విద్యార్థులకు 10, డే స్కాలర్లకు 7 రకాల విద్యా సామగ్రితో కిట్లను అందించారు. ఈ కార్యక్రమానికి సుమారు 15వేల మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ చారిత్రాత్మక వేడుకకు రాష్ట్రంలోని ప్రభుత్వ బడులు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు (కేజీబీవీలు), ప్రభుత్వ గురుకులాలు, విద్యా వసతి గృహాల నుంచి దాదాపు 15 వేల మంది విద్యార్థులు తరలివచ్చారు. విద్యార్థులు చదువుకునే విద్యాసంస్థల రకాన్ని బట్టి వారి అవసరాలకు తగినట్లుగా ఈ కిట్లను ప్రభుత్వం ప్రత్యేకంగా డిజైన్ చేసింది.

# సమగ్ర భూ సర్వేకు సన్నద్ధం

**రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**ప్రజా దీవెన, హైదరాబాద్:** భూ సమస్యలు, భూవివాదాలు లేని తెలంగాణను నిర్మించాలనే లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో భూ సర్వే నిర్వహించాలని కీలక నిర్ణయం తీసుకుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా భూముల రీసర్వే కార్యక్రమాన్ని వచ్చే నెల నుంచి దశల వారీగా ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. శుక్రవారం నాడు రెవెన్యూ అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి గారు మాట్లాడుతూ రాష్ట్రంలో మొత్తం 10,954 రెవెన్యూ గ్రామాలుండగా తొలి దశలో హైదరాబాద్ మినహా మిగిలిన 32 జిల్లాల నుంచి 70 గ్రామాల చొప్పున మొత్తం 2240 గ్రామాలను ఎంపిక చేసి రీసర్వే చేపట్టనున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భూమి రైతుకు కేవలం ఆస్తి మాత్రమే కాదని.. అది అతని జీవనాధారమని ప్రతి అంగుళం భూమికి స్పష్టమైన హద్దులు, ప్రతి సర్వే నంబర్‌కు భూదార్, ప్రతి రైతుకు భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణను భూ వివాదాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ఈ రీ-సర్వే కార్యక్రమం చారిత్రాత్మక మైలురాయిగా నిలుస్తుందని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇప్పటికీ అనేక ప్రాంతాల్లో 1936 నాటి నిజాం కాలం సర్వే రికార్డులే ప్రధాన ఆధారంగా ఉన్నాయని, కాలక్రమేణా భూముల విభజనలు, ఉపసంఖ్యలు పెరగడం, పట్టణీకరణ విస్తరించడం, పరిపాలనా సరిహద్దులు మారడం వల్ల అనేక ప్రాంతాల్లో భూముల అసలు హద్దులపై స్పష్టత లేకుండా పోయిందన్నారు. ఈ పరిస్థితులకు శాశ్వత పరిష్కారం చూపేందుకే ప్రభుత్వం సమగ్ర రీ-సర్వే చేపడుతోందని తెలిపారు. భూ వివాదాల పరిష్కారంలో భాగంగా రాష్ట్రంలో నిజాం కాలం నుంచి నక్షాలు లేని 378 గ్రామాలను గుర్తించామని, వాటిలో ఇప్పటికే 5 గ్రామాల్లో రీ-సర్వే పూర్తి చేసి భూదార్ నంబర్లు కేటాయించినట్లు తెలిపారు. మిగిలిన 373 గ్రామాల్లో కూడా రోవర్స్ వంటి ఆధునిక సాంకేతికతతో సర్వే పనులు వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. గొలుసులు, కర్రలు, క్రాస్ స్టాఫ్, మెజరింగ్ టేప్ వంటి పాత సర్వే పరికరాలకు పూర్తిగా స్వస్తి చెబుతున్నామని మంత్రి తెలిపారు. డీజీపీఎస్, రోవర్స్, జీఐఎస్, క్యూజీఐఎస్ వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ శాస్త్రీయ పద్ధతిలో భూముల సర్వే నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇప్పటికే 411 రోవర్స్ కొనుగోలు చేయగా, త్వరలో మరో 400 రోవర్స్ కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించారు. భూముల రీ-సర్వే పూర్తయిన తర్వాత ప్రతి భూకమతానికి ఖచ్చితమైన హద్దులను నిర్ణయించి, ప్రతి సర్వే నంబర్‌కు ప్రత్యేక భూదార్ నంబర్ కేటాయించనున్నట్లు మంత్రి తెలిపారు. ఆధార్ తరహాలో ప్రతి భూమికి ప్రత్యేక గుర్తింపుగా భూదార్ కార్డులు జారీ చేస్తామని చెప్పారు. డీజీపీఎస్ ద్వారా సేకరించిన సమాచారాన్ని క్యూజీఐఎస్ సాఫ్ట్‌వేర్‌లో నిక్షిప్తం చేసి భూ భారతి పోర్టల్‌లో నమోదు చేయనున్నట్లు తెలిపారు.తెలంగాణ ప్రాంతంలో 1948 నాటికి సుమారు 40 లక్షల సర్వే నంబర్లు ఉండగా, ప్రస్తుతం అవి 2 కోట్ల 29 లక్షలకు పెరిగాయని రాష్ట్రంలోని అన్ని సర్వే నంబర్లకు దశలవారీగా భూదార్ నంబర్లు కేటాయించేందుకు ప్రభుత్వం సమగ్ర కార్యాచరణ రూపొందించిందన్నారు. రీ-సర్వే కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు అవసరమైన మానవ వనరులను ప్రభుత్వం సమకూర్చిందని, 5,520 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లకు శిక్షణ ఇచ్చి లైసెన్సులు జారీ చేశామని, భూవిస్తీర్ణాన్ని బట్టి ప్రతి మండలానికి 4 నుంచి 6 మంది సర్వేయర్లను నియమించామని చెప్పారు. రాష్ట్రంలోని రెవెన్యూ గ్రామాలను క్లస్టర్లుగా విభజించి ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. భూముల రీ-సర్వే పూర్తయిన తర్వాత ప్రతి కమతానికి ఖచ్చితమైన సరిహద్దులు, ప్రత్యేక పటాలు సిద్ధమవుతాయని, తద్వారా భూ యాజమాన్యంపై ఎలాంటి వివాదాలకు తావు ఉండదన్నారు. భూ భారతి చట్టం ద్వారా సాగు భూముల రిజిస్ట్రేషన్లకు సర్వే పటం తప్పనిసరి చేసిన నేపథ్యంలో రీ-సర్వే ద్వారా భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ ప్రక్రియలు మరింత పారదర్శకంగా, వేగవంతంగా మారనున్నాయని తెలిపారు.

# మణికొండలో జనసేన కార్యాలయం ప్రారంభం

**మణికొండ మల్కం చెరువు సమీపంలో కొత్త ఆఫీస్**

**జెండా ఎగురేసి ప్రారంభించిన జనసేనాని పవన్ కళ్యాణ్**



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** హైదరాబాద్‌లో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం అయ్యింది. పార్టీ అధినేత, ఎపి డిప్యూటి సిఎం÷- పవన్ కళ్యాణ్ కార్యాలయాన్ని ప్రారంభించారు. హైదరాబాద్‌లోని మణికొండ మల్కం చెరువు సమీపంలో నూతనంగా నిర్మించిన జనసేన తెలంగాణ రాష్ట్ర కార్యాలయం శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలతో అధికారికంగా ప్రారంభమైంది. జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయ ప్రారంభోత్సవం సందర్భంగా పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ జనసేన జెండాను ఆవిష్కరించి కార్యాలయంలోకి అడుగుపెట్టారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తెలంగాణ తల్లి చిత్రపటానికి నమస్కరించి, రాష్ట్ర నాయకులతో ముచ్చటించారు. రాబోయే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (ఉఊఓఅ) ఎన్నికల్లో జనసేన పార్టీ బరిలోకి దిగుతుందని పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఇప్పటికే స్పష్టం చేశారు. ఒంటరిగానైనా సరే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో పోటీ చేస్తామని, క్షేత్రస్థాయిలో పార్టీకి బలం పెంచేందుకు త్వరలోనే తానే స్వయంగా తెలంగాణవ్యాప్తంగా పర్యటిస్తానని ఆయన ప్రకటించారు. ఈ క్రమంలోనే గ్రేటర్ ఎన్నికలను ఒక సవాల్‌గా తీసుకుని క్యాడర్‌ను సమాయత్తం చేసేందుకు ఈ నూతన కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా మారిన జనసేన పార్టీ.. తెలంగాణపై తన రాజకీయ దృష్టిని కేంద్రీకరించింది. రాష్ట్రంలో పార్టీ విస్తరణ, సంస్థాగత బలోపేతమే లక్ష్యంగా సరికొత్త వ్యూహాలతో దూకుడు పెంచింది. హైదరాబాద్‌లో ఇప్పటికే జనసేన పార్టీకి కార్యాలయం ఉన్నప్పటికీ.. తెలంగాణలో పార్టీ ఉనికిని మరింత బలంగా చాటేందుకు ఈ కొత్త ఆఫీస్‌ను అందుబాటులోకి తెచ్చారు. రాష్ట్రంలో పార్టీ చేరికలను ప్రోత్సహించేందుకు వీలుగా త్వరలోనే ఒక ప్రత్యేక 'జాయినింగ్స్ కమిటీ'ని కూడా ఏర్పాటు చేయనున్నారు. ఈ కార్యాలయం కేంద్రంగానే తెలంగాణలో సంస్థాగత నిర్మాణం, కమిటీల ఏర్పాటు, ఇతర రాజకీయ వ్యూహాలపై జనసేన నాయకత్వం దృష్టి సారించనుంది. ఇటీవలి కాలంలో పవన్ కళ్యాణ్ హైదరాబాద్‌లో ప్రెస్‌మీట్ పెట్టడం, ఢిల్లీ వేదికగా జరిగిన 'సేన ప్రస్థానం' కార్యక్రమంలో తెలంగాణ రాజకీయాల గురించి ప్రస్తావించడం, అలాగే హనుమకొండలో తన అభిమాని నిరంజన్‌ను కలవడం వంటి వరుస పరిణామాలు జనసైనికుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. ఆంధ్రప్రదేశ్‌లో సాధించిన విజయ ఉత్సాహంతో తెలంగాణలోనూ జనసేనను ఒక బలమైన ప్రత్యామ్నాయ శక్తిగా నిలబెట్టాలని పవన్ భావిస్తున్నారు. ఈ నూతన కార్యాలయం ప్రారంభోత్సవంతో తెలంగాణ రాజకీయాల్లో జనసేన తన తదుపరి పొలిటికల్ రోడ్ మ్యాప్‌ను ఎలా సిద్ధం చేసుకోబోతోందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# క్షేత్ర స్థాయిలో విస్తృతంగా పర్యటించండి

**హౌసింగ్ కార్పొరేషన్ ఎండి వి. పి. గౌతం**

**ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై ప్రాజెక్టు డైరక్టర్లు, ఎఇ లతో సమీక్ష**

**ప్రజా దీవెన, హైదరాబాద్:** నిరంతరం క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అందుబాటులో ఉంటూ ఇంటి నిర్మాణాలు త్వరితగతిన పూర్తి జిల్లాల ప్రాజెక్టు డైరక్టర్లు, ఇంజనీరింగ్ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపాలని హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టర్ శ్రీ వి.పి.గౌతం సూచించారు. అంతే కాకుండా రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా ప్రస్తుతం జరుగుతున్న సర్వేలో గ్రామ సమాఖ్యలతో సమన్వయం చేసుకోవాలని పూర్తి పారదర్శకంగా వివరాలను సేకరించాలని స్పష్టం చేశారు. హైదరాబాద్ లోని హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయం నుంచి శుక్రవారం జిల్లాల ప్రాజెక్టు డైరక్టర్లు, డిప్యూటీ ఇంజనీర్లు, ఎఇలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది సెప్టెంబరు నాటికల్లా మొదటి విడతలో మంజూరైన ఇండ్లన్నీ పూర్తి అయ్యేలా, పకడ్బందీ ప్రణాళికతో పనిచేయాలన్నారు. ముఖ్యమంత్రి రేవంతరెడ్డి నిర్దేశించినట్లుగా మరో లక్ష ఇండ్ల గృహ ప్రవేశాలు జరిగేలా కృషి చేయాలన్నారు. ఇందుకోసం ఎఇలు నిరంతరం గ్రామాల్లో పర్యటిస్తూ, లబ్ధిదారులు ఇండ్ల పనులను వేగవంతంగా పూర్తి చేసుకునేలా చైతన్య పరచాలని ఎండి గౌతం ఆదేశించారు. వారు ఇంటి నిర్మాణాల కోసం అధిక మొత్తంలో ఖర్చు పెట్టి ఇబ్బందులు పడకుండా వారికి అవగాహన కల్పించాలని ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. లాగే వివిధ ప్రాంతాల్లోని డబుల్ బెడ్ రూం కాలనీల్లోని మౌలిక వసతుల కల్పన పనులను, వాటి కేటాయింపు ప్రక్రియపై సమీక్షిస్తూ, ఆయా కాలనీల్లోనే గృహ నిర్మాణ శాఖ ఎఇల కార్యాలయాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ పనులన్నీ యుద్ధప్రాతిపదికిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని గుడిసెలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యాన్ని సాధించేందుకు, గ్రామాల్లో గుడిసెల్లో నివస్తున్న వారి వివరాలను సమగ్రంగా సేకరించాలని అధికారులకు సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో కార్పొరేషన్ చీఫ్ ఇంజనీర్ ఎం.చైతన్య కుమార్, సూపరింటెండింగ్ ఇంజనీర్ విజయకుమార్, జనరల్ మేనేజర్లు మమత, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సమస్యలు పరిష్కరించాలి

**నాణ్యమైన యంత్రాలను సమకూర్చాలి**

**బాయిబాట కార్యక్రమానికి శ్రీధర్ బాబు ఆటంకాలు**

**టిఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత విమర్శలు**



**ప్రజా దీవెన, పెద్దపల్లి :** 'బాయి బాట' కార్యక్రమం చేపడితే రాజకీయంగా తమను అడ్డుకోవాలని మంత్రి శ్రీధర్‌బాబు పోలీసులను ఏర్పాటు చేశారని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత ఆరోపించారు. ఎంత అడ్డుకుంటే అంత బలంగా ముందుకు సాగుతామన్నారు. బాయిబాట కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టును కవిత సందర్శించారు. కార్మికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టులో ఉద్యోగులకు సౌకర్యాలు, సరైన యంత్రాలు, పనిముట్లు ఏర్పాటు చేయాలని కోరారు. సింగరేణి కార్మికులకు ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన హామీలన్నీ వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సింగరేణిలో క్వాలిటీ యంత్రాలు లేవు.. వారి భద్రతను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కల్వకుంట్ల కవిత అన్నారు. సింగరేణి కార్మికుల సమస్యలు, స్థానిక మంత్రి శ్రీధర్ బాబు వైఖరిని ఎండగడుతూ ఆమె వ్యాఖ్యలు చేశారు. అదే సమయంలో మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావుపై ఆమె చేసిన వ్యాఖ్యలు అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. సింగరేణి కార్మికుల క్షేమమే తమకు ముఖ్యమని స్పష్టం చేసిన కవిత.. ప్రస్తుతం సింగరేణిలో కార్మికులకు కనీస నాణ్యత కలిగిన యంత్రాలు అందుబాటులో లేవని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాణాలను పణంగా పెట్టి పనిచేసే బొగ్గు గని కార్మికుల భద్రతను ప్రస్తుత ప్రభుత్వం గాలికొదిలేసిందని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో సింగరేణి కార్మికులకు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డిని హరీష్ రావే కాపాడుతున్నారు సంచలన వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు.. స్థానిక మంత్రి శ్రీధర్ బాబు వైఖరిని తీవ్రంగా తప్పుబట్టారు. తాము సింగరేణి ప్రాంతాల్లో పర్యటిస్తుంటే మంత్రి శ్రీధర్ బాబు కావాలనే తమ పర్యటనలను అడ్డుకుంటున్నారని ఆరోపించారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లకుండా అడ్డుకుంటూ, ఈ వ్యవహారం ద్వారా శ్రీధర్ బాబు రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తున్నారని విమర్శించారు.

# 'విద్య'కు వాట్సాప్ సేవలు

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** డిజిటల్ పాలనలో తెలంగాణ ప్రజాప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. విద్యాశాఖ ద్వారా అన్ని పాఠశాలల సమాచారం ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు, విద్యార్థులకు అందించనున్నారు. మీసేవ సహకారంతో వాట్సాప్ ద్వారా ఇకపై స్కూల్ అప్డేట్స్ నేరుగా వారి ఫోన్ కు చేరనున్నాయి. ఎల్బీ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఈ సేవలను అధికారికంగా ప్రారంభించారు. వినూత్న కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 18 లక్షల మందికి పైగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాఠశాల విద్యకు సంబంధించిన ముఖ్యమైన సమాచారం, సేవలు, ప్రభుత్వ కార్యక్రమాల వివరాలను నేరుగా వాట్సాప్ ద్వారా పొందనున్నారు. విద్యా పురోగతి, పరీక్షల సమాచారం, విద్యా సామగ్రి పంపిణీ, స్కాలర్షిప్‌లు, పాఠశాల కార్యక్రమాలు, ఆరోగ్య, సంక్షేమ కార్యక్రమాల వంటి అంశాలపై సకాలంలో సమాచారం అందుబాటులోకి రానుంది. ప్లాట్‌ఫారమ్‌ను ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వ సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్ / కమ్యూనికేషన్స్ (ఐటిఇ&సి) శాఖకు చెందిన ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ–మీసేవ విభాగం, పాఠశాల విద్యా శాఖతో కలిసి అభివృద్ధి చేసింది. విద్యార్థులు, తల్లిదండ్రులకు పారదర్శకంగా, సులభమైన రీతిలో వేగవంతమైన సేవలను అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది ఈ డిజిటల్ సేవలను వినియోగించు కుంటున్నారు. వాట్సాప్ ద్వారా మీసేవ ప్రస్తుతం అందిస్తున్న ప్రధాన సేవలు ఇలా ఉన్నాయి. విద్యార్థుల ప్రోగ్రెస్ రిపోర్టులు,హాల్ టికెట్ల డౌన్‌లోడ్,మార్కుల మెమోలు,పరీక్షా ఫలితాలు,ఎస్ఎస్సీ మెమోలు, బోనెడ్ సర్టిఫికెట్లు,ట్రాన్స్ ఫర్ సర్టిఫికెట్లు,ఎస్ఎస్సీ మెమో సవరణల దరఖాస్తులు సేవల వల్ల విద్యార్థులు, తల్లిదండ్రులు కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గి, సమయంతో పాటు వ్యయం ఆదా అవుతోంది. త్వరలో అందుబాటులోకి రానున్న సేవలు తదుపరి దశలో క్రింది సేవలను కూడా వాట్సాప్ వేదికలో అందుబాటులోకి తీసుకురానున్నారు. యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ వివరాలు,విద్యార్థుల హాజరు సమాచారం,ప్రీ–మెట్రిక్ స్కాలర్‌షిప్ దరఖాస్తులు,మధ్యాహ్న భోజన పథకం వివరాలు,ఆరోగ్య, సంక్షేమ కార్యక్రమాలు,క్రీడలు, సహపాఠ్య కార్యక్రమాల సమాచారం, రెసిడెన్షియల్ పాఠశాలల సంక్షేమ కార్యక్రమాల వివరాలు,విద్యార్థులు, తల్లిదండ్రుల అభిప్రాయ సేకరణ ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా రాష్ట్ర పక్షి 'పాలపిట్ట'ను డిజిటల్ మస్కట్‌గా పరిచయం చేశారు. పాలపిట్ట యానిమేషన్ వీడియోల ద్వారా విద్యార్థులు, తల్లిదండ్రులకు ముఖ్యమైన సమాచారం, అవగాహన సందేశాలు, వీడియోలు వాట్సాప్‌లో పంపించబడతాయి. దీనివల్ల ప్రభుత్వ విద్యా సమాచార ప్రసారం మరింత సులభంగా, ఆకర్షణీయంగా, ప్రజలకు చేరువ అవుతుంది. సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, విద్యా రంగంలో సాంకేతికత వినియోగాన్ని మరింత విస్తరించి విద్యార్థుల అభ్యాస ఫలితాలను మెరుగుపరచడం, తల్లిదండ్రులతో ప్రభుత్వ అనుసంధానాన్ని బలోపేతం చేయడం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రజలకు చేరువైన, సమర్థవంతమైన డిజిటల్ సేవల అందింపులో తెలంగాణ మరోసారి దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. వాట్సాప్ ఆధారిత పాఠశాల విద్యా సేవల ప్రారంభం తెలంగాణ డిజిటల్ పరివర్తన ప్రయాణంలో మరో ముఖ్యమైన మైలురాయిగా నిలవనుంది.

## జిమ్‌లపై పోలీసుల దాడులు

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** నగరంలోని పలు జిమ్‌లపై ఏసీపీ ఆకస్మిక తనిఖీలు కొనసాగుతున్నాయి. ఇటీవల జిమ్‌లలో వరుసగా యువకులు ప్రాణాలు కోల్పోతున్న ఘటనల నేపథ్యంలో పోలీసులు రంగంలోకి దిగారు. శరీరాకృతి కోసం స్టెరాయిడ్లను విచక్షణారహితంగా వాడటం వల్ల తీవ్రమైన గుండె జబ్బులు, కిడ్నీ సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు. దీంతో వెంటనే అప్రమత్తమైన పోలీసులు హైదరాబాద్‌లోని పలు జిమ్‌లలో వరుసగా తనిఖీలు చేస్తున్నారు. శుక్రవారం కుల్సుంపురా, టప్పాచబుత్ర, గుడిమల్కాపూర్ ప్రాంతాల్లోని జిమ్‌లలో పోలీసుల ముమ్మరంగా సోదాలు నిర్వహించారు. ఈ క్రమంలో శరీరాకృతి కోసం యువత యథేచ్ఛగా స్టెరాయిడ్ ఇంజెక్షన్లు, మాత్రలు వాడుతున్నట్లు గుర్తించారు. జిమ్‌లలో యువకులను కలిసిన ఏసీపీ.. స్టెరాయిడ్ల వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. షార్ట్‌కట్ పద్ధతులను వదిలి, సహజ పద్ధతుల్లోనే ఫిట్‌నెస్ సాధించాలని యువతకు పోలీసులు సూచనలు చేస్తున్నారు.

## మైనర్ల డ్రైవింగ్‌ను క్షమించేది లేదు

### స్కూల్ యాజమాన్యాలతో భేటీఓ సిపి సజ్జన్నార్

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** మైనర్లు డ్రైవింగ్ చేస్తే అస్సలు క్షమించమని హైదరాబాద్ సీపీ సజ్జనార్ స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో 'స్కూల్ పిల్లల భద్రత'పై స్కూల్ యాజమాన్యాలు, సంబంధిత శాఖలతో ట్రాఫిక్ పోలీసులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. సిటీ పరిధిలో 3500లకు పైగా స్కూల్స్ ఉన్నాయని, వీటిలో 12 లక్షలకు పైగా విద్యార్థులు చదువుతున్నారని అన్నారు. సేఫ్ స్కూల్ ఎన్విరాన్మెంట్ క్రియేట్ చేయడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పాటించడం అన్నది అలవాటుగా మారాలని సూచించారు. విద్యాసంస్థల్లో ర్యాంక్స్ ఇంపార్టెంట్ కాదని.. సేఫ్ ఎన్విరాన్మెంట్ ముఖ్యమని సీపీ స్పష్టం చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో స్కూల్ బస్సు డ్రైవర్లు పట్టుబడుతున్నారని తెలిపారు. విద్యార్థులు స్కూల్‌కు ఏ విధంగా వస్తున్నారనే దానిపై స్కూల్ యాజమాన్యం వద్ద పూర్తి రూట్‌మ్యాప్ ఉండాలన్నారు. పిల్లలు పాఠశాలకు వస్తున్నారంటే.. ఏం జరిగినా స్కూల్ యాజమాన్యానిదే బాధ్యత అని తేల్చిచెప్పారు. స్కూల్ బస్సులను నడిపే డ్రైవర్స్‌పై నిఘా ఉంచాలని సీపీ సూచించారు. ట్రాఫిక్ వాలంటీర్లు, మార్షల్స్‌ను విద్యాసంస్థలు నియమించుకోవాలని అన్నారు. పిల్లలు తెలిసీ తెలియక నేరాల్లో ఇన్వాల్వ్ అవుతున్నారని.. పిల్లలపై టీచర్స్, పేరెంట్స్ పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. స్కూల్ పరిసరాల్లో ఖచ్చితంగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. స్కూల్ పరిసరాల్లో పొగాకు ఉత్పత్తులు అమ్మడం నేరమని... అలాంటి వాటిపై పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. దేశవ్యాప్తంగా ప్రతిరోజు 45 మంది విద్యార్థులు యాక్సిడెంట్లో చనిపోతున్నారని, యాక్సిడెంట్లు మర్డర్ల కంటే ప్రమాదకరమన్నారు. అందుకే స్కూల్ విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించాలని సీపీ సజ్జనార్ వెల్లడించారు.

# ధాన్యం నిల్వ వ్యవస్థ నిర్దిష్టంగా ఆధునీకరణ

### ధాన్యం నిల్వ వ్యవస్థ ఆధునీకరణకు చర్యలు

### ప్రస్తుత కొనుగోలు వ్యవస్థ కొనసాగుతుంది.

### ఎస్‌హెచ్‌జీలు, పీఏసీఎస్‌ల పాత్ర యథాతథం

### మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి వెల్లడి



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** రాష్ట్రంలో ధాన్యం నిల్వ వ్యవస్థను మరింత శాస్త్రీయంగా, ఆధునికంగా తీర్చిదిద్దేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపడుతోందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రధాన వరి ఉత్పత్తి జిల్లాల్లో 20 ప్రాంతాల్లో అత్యాధునిక సైలోల ఏర్పాటుపై ప్రభుత్వం పరిశీలన చేస్తున్నట్లు వెల్లడించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో శుక్రవారం ధాన్య నిల్వ, రవాణా రంగానికి చెందిన ప్రముఖ సంస్థల ప్రతినిధులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో వరి ఉత్పత్తి, ధాన్యం కొనుగోళ్లు ప్రతి ఏడాది పెరుగుతున్న నేపథ్యంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిల్వ సామర్థ్యాలను కూడా పెంచాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. అందులో భాగంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సైలోల ఏర్పాటును ప్రభుత్వం పరిశీలిస్తోందన్నారు. ప్రారంభ దశలో 50 వేల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యంతో సైలోల నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేసే అవకాశాలను అధ్యయనం చేస్తున్నామని చెప్పారు. సైలోలు ప్రస్తుతం అమలులో ఉన్న ధాన్యం కొనుగోలు, నిల్వ వ్యవస్థలకు ప్రత్యామ్నాయం కాదని, వాటికి అనుబంధంగా పనిచేసే ఆధునిక మౌలిక వసతులుగా ఉపయోగపడతాయని స్పష్టం చేశారు. 'తెలంగాణలో రైతుల నుంచి ధాన్యం కొనుగోళ్లలో స్వయం సహాయక సంఘాలు, ఇకేపీ కేంద్రాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. భవిష్యత్తులో కూడా వారి పాత్ర కొనసాగుతుంది. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రస్తుత కొనుగోలు వ్యవస్థను కొనసాగిస్తూనే ఆధునిక సాంకేతికతను అనుసంధానం చేస్తాం' అని మంత్రి తెలిపారు. పంట కోతల అనంతరం నిల్వ నష్టాలను తగ్గించడం, ధాన్యం నాణ్యతను పరిరక్షించడం, రవాణా వ్యవస్థను వేగవంతం చేయడం, సరఫరా గొలుసును మరింత సమర్థవంతంగా మార్చడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఆయన చెప్పారు. సమావేశంలో పాల్గొన్న సాంకేతిక నిపుణులు ఆధునిక సైలోల ద్వారా ధాన్యం స్వీకరణ నుంచి నిల్వ, రవాణా వరకు మొత్తం ప్రక్రియను ఆటోమేటెడ్ పద్ధతిలో నిర్వహించవచ్చని వివరించారు. డిజిటల్ నాణ్యత పరీక్షలు, యాంత్రిక అన్‌లోడింగ్, సెన్సార్ ఆధారిత పర్యవేక్షణ, శాస్త్రీయ నిల్వ విధానాల ద్వారా ధాన్య నాణ్యతను దీర్ఘకాలం కాపాడవచ్చని తెలిపారు. ÷–రస్తుతం కొనుగోలు కేంద్రాలు, నిల్వ కేంద్రాల వద్ద ఎదురవుతున్న కార్మికుల కొరత, రవాణా ఆలస్యం వంటి సమస్యలకు కూడా ఈ వ్యవస్థ సమర్థవంతమైన పరిష్కారం చూపగలదని మంత్రి అభిప్రాయపడ్డారు. ల్గ÷ల్వే అనుసంధానంతో కూడిన ఆధునిక లాజిస్టిక్స్ వ్యవస్థ ద్వారా ధాన్యాన్ని రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు, దేశవ్యాప్తంగా వినియోగ కేంద్రాలకు వేగంగా తరలించే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రధాన వరి ఉత్పత్తి జిల్లాల్లో సైలోల ఏర్పాటుకు అనువైన ప్రాంతాలు, నిల్వ సామర్థ్యాలు, పెట్టుబడి వ్యయం, అమలు విధానాలపై సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని మంత్రి సంబంధిత సంస్థలను ఆదేశించారు.'ధాన్యం కొనుగోలు, నిల్వ, రవాణా, పంపిణీ వ్యవస్థలను మరింత బలోపేతం చేసి రైతులకు, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడం ప్రభుత్వ లక్ష్యంగా సాంకేతికతను వినియోగిస్తూ వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థను భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతాం' అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

## మెకెదాటు డ్యామ్ నిర్మాణం కుదరదు

### కర్నాటక తీరుకు నిరసనగా తమిళ అసెంబ్లీలో తీర్మానం

**చెన్నై:** కర్ణాటక ప్రభుత్వం కావేరీ నదిపై మేకెదాటు వద్ద డ్యామ్ నిర్మాణానికి చేస్తున్న ప్రయత్నాలను తమిళనాడు ప్రభుత్వం వ్యతిరేకించింది. మేకెదాటు డ్యామ్ నిర్మాణాన్ని తమిళనాడు ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. డ్యామ్ నిర్మాణంతో కావేరి డెల్టా రైతులకు తీవ్రనష్టం కలుగుతుందని తమిళనాడు ప్రభుత్వం ఆరోపిస్తోంది. గత నెలలో తమిళనాడు ముఖ్యమంత్రి జోసఫ్ విజయ్ ప్రధాని నరేంద్ర మోదీని కలిసిన సందర్భంగా మేకెదాటు వద్ద డ్యామ్ నిర్మాణాన్ని అడ్డుకోవాలని వినతి పత్రం సమర్పించారు. కావేరి నిర్వాహక మండలిలో సభ్యులుగా ఉన్న రాష్ట్రాల ఆమోదం లేకుండా మేకెదాటు ప్రాజెక్టును చేపట్టడానికి వీలులేదని, ఈ విషయమై కేంద్ర జలశక్తి శాఖకు, కేంద్ర నీటి వనరులకు శాఖకు ఆదేశాలివ్వాలని మోదీని కోరారు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల మధ్య వివాదానికి దారి తీసిన మేకెదాటు ప్రాజెక్ట్‌పై తమిళనాడు అసెంబ్లీలో కీలక తీర్మానం జరిగింది. మేకెదాటు డ్యామ్ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ శుక్రవారం ఉదయం ముఖ్యమంత్రి విజయ్ అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. కర్ణాటక ప్రతిపాదిస్తున్న ఈ ప్రాజెక్ట్ కావేరి నదీ జలాల వివాదాల ట్రిబ్యునల్ తుది అవార్డుతో పాటు.. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను పూర్తిగా ఉల్లంఘిస్తోందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పర్యావరణ, సాంకేతిక అనుమతులు సహా ప్రాజెక్టుకు సంబంధించిన ఎలాంటి అనుమతులూ ఇవ్వొద్దని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన ఈ తీర్మానానికి కాంగ్రెస్, వీసీకే, ఇతర పార్టీలు మద్దతు తెలిపాయి.

# 'నీట్'గా అనుమతి

### పరీక్ష నిలిపివేతకు సుప్రీంకోర్టు నో

### టెలిగ్రామ్ పై నిషేధం సబబే

### కేంద్రం నిర్ణయానికి ఢిల్లీ హైకోర్టు మద్దతు

### టెలిగ్రామ్‌లో నీట్ ఫేక్ పేపర్ల సేల్

### జైపూర్‌లో 19 ఏళ్ల స్టూడెంట్ అరెస్ట్




**న్యూఢిల్లీ:** నీట్ టెస్టుకు సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రీ–ఎగ్జామ్ సంబంధిత పిటిషన్లపై అత్యవసర విచారణను తిరస్కరించింది. జస్టిస్ పి.ఎస్. నరసింహ, అరవింద్ కుమార్ బెంచ్ ఈ అంశాన్ని పరిశీలించి, వాయిదా కోరుతూ వచ్చిన అభ్యర్థనలను తోసిపుచ్చింది. ఎగ్జామ్ షెడ్యూల్ మార్చడానికి ఎలాంటి కారణాలు లేవు. అభ్యర్థుల ఆందోళనలను గుర్తించాము కానీ ఎగ్జామ్ ప్రక్రియను భంగపరచకూడదు. ఎన్టీఏ భద్రతా ఏర్పాట్లు చేసింది. ఎగ్జామ్ జూన్ 21నే జరుగుతుంది అని బెంచ్ పేర్కొంది. 1,487 మంది అభ్యర్థుల తరఫున అడ్వకేట్ వినీత్ జిందల్ ఒక నెల వాయిదా కోరారు. వారు పేపర్ లీటిలో ఎలాంటి పాత్ర వహించలేదని, ఆందోళన, స్ట్రెస్ ఎదుర్కొంటున్నారని చెప్పారు. కానీ కోర్టు తిరస్కరించింది.

#### టెలిగ్రామ్కు షాక్

టెలిగ్రామ్ యాప్పై కేంద్ర ప్రభుత్వం విధించిన తాత్కాలిక నిషేధాన్ని ఢిల్లీ హైకోర్టు శుక్రవారం సమర్థించింది. నీట్ రీ ఎగ్జామ్ ముందు ఈ చర్య తీసుకోవడం సముచితమని, అనుపాతం కాదని తీర్పు ఇచ్చింది. ప్రభుత్వ చర్యలు కనీస పరిమితులతో ఉన్నాయని కోర్టు అభిప్రాయపడింది. జూన్ 21న జరగనున్న నీట్ రీటెస్టును సురక్షితంగా నిర్వహించడానికి జూన్ 16 నుంచి 22 వరకు టెలిగ్రామ్ను తాత్కాలికంగా బ్లాక్ చేసిన విషయం తెలిసిందే. ఫేక్ ప్రశ్నాపత్రాలు, మోసాలు, తప్పుడు సమాచారం వ్యాప్తి చేసే ఛానళ్లను అరికట్టడానికి ఈ నిర్ణయం తీసుకున్నారు. టెలిగ్రామ్ కంపెనీ ఈ ఆర్డర్ను సేవాలు చేస్తూ కోర్టును ఆశ్రయించింది. కానీ కోర్టు ప్రభుత్వ వైఖరిని సమర్థించింది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యాక్ట్ సెక్షన్ 60ఏప్రకారం ప్రభుత్వం ఈ ఆదేశం ఇచ్చిందని, ఇది అత్యవసర పరిస్థితుల్లో సముచితమని జస్టిస్ తేజస్ కారియా నేతృత్వంలోని బెంచ్ తెలిపింది. టెలిగ్రామ్ వాదనలను తోసిపుచ్చి, ప్ర భుత్వ చర్యలు సమంజసమని స్పష్టం చేసింది. ఇది విద్యార్థుల భవిష్యత్తును రక్షించడానికి అవసరమనికోర్టు అభిప్రాయపడింది. ఈ తీర్పు బిలిగ్రాము పెద్ద ఎదురుదెబ్బగా మారింది. దేశవ్యాప్తంగా సుమారు 15 కోట్ల మంది యూజర్లు ఉన్నప్పటికీ, పరీక్షా సమగ్రత కోసం ఈ చర్య తీసుకోవాల్సి వచ్చిందని ప్రభుత్వం వాదించింది. ఎన్టీఏ సిఫార్సు మేరకు ఈ నిషేధం అములు చేశారు. శ్రీ ఎగ్జామ్ తర్వాత జూన్ 22 వరకు నిషేధం కొనసాగుతుంది.

#### ఫేక్ ప్రశ్నాప త్రాలు.. విద్యార్థి అరెస్ట్

రాజస్థాన్ లోని భిల్వారా నుంచి 19 ఏళ్ల విద్యార్థి ఆకాష్ చౌదరిని పోలీసులు అలెస్టు చేశారు. ఈ విద్యార్థి టెలిగ్రామ్ ఛానల్ పేపర్ మాపియా ద్వారా నీట్ టెస్ట్ ఫేక్ ప్రశ్నాపత్రాలను అమ్మేవాడు. అమెరికా ఆధారిత వీపీఎస్ ప్రాక్సీ నెట్ వర్క్ ఉపయోగించి తన గుర్తింపు ను దాచిరు పని చేశాడు. ప్రతి ప్రశ్నాపత్రానికి నాలుగువేలరూపాయలు వసూలు చేసేవాడు క్యూలర్ కోడ్ ద్వారా చెల్లింపులు స్వీకరించేవాడు. ఛానల్లో సుమారు 52 మంది సభ్యులు ఉన్నారు. ఫేర్ పేపర్లను నీట్ ప్రిపరేషన్ బుక్స్ నుంచి స్కాన్ చేసి నిజమైనవి అని చెప్పి ఆమె వాడు జూన్ 21న జరగనున్న రీ ఎగ్జామ్కు మూడు రోజుల ముందు ఈబలెసు జరిగింది. విద్యార్థులు, తల్లిదండ్రులను ఇలాంటి మోసాల నుంచి జాగ్రత్తగా ఉండాలని ఎన్టీఏ హెచ్చరించింది. నిజమైన లీక్ జరగలేదని స్పష్టం చేసింది.

## 'మూసీ' కి పచ్చజెండా

### అనుమతులు ఇస్తూ రక్షణ శాఖ ఉత్తర్వులు జారీ

### రూ.533.42 కోట్ల విలువైన 83.81 ఎకరాల డిఫెన్స్ భూమి అప్పగింత

### అనుమతులపై సిఎం రేవంత్ రెడ్డి హర్షం

### కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు కృతజ్ఞతలు

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం తలపెట్టిన మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధికి కీలక ముందడుగు పడింది. గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ అమలుకు కేంద్రం నుంచి అధికారిక అనుమతి లభించింది. మూసీ రివర్‌ఫ్రంట్ ప్రాజెక్ట్‌కు కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బాపూఘాట్‌ను 'గాంధీ సరోవర్'గా అభివృద్ధి చేయడానికి వర్కింగ్ పర్మిషన్‌ను మంజూరు చేసింది. రూ.533.42 కోట్ల విలువైన 83.81 ఎకరాల డిఫెన్స్ భూమి వినియోగానికి అనుమతిచ్చింది. ఆర్టిలరీ సెంటర్ గోల్కొండ పరిధిలోని భూమిలో అభివృద్ధి పనులకు కేంద్రం క్లియరెన్స్ ఇచ్చింది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్లాగ్‌షిప్ ప్రాజెక్ట్‌కు కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ నుండి కీలక అనుమతులు లభించాయి. హైదరాబాద్‌లోని బాపు ఘాట్ వద్ద నిర్మించతలపెట్టిన గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ పనులకు రక్షణ శాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ కీలకమైన క్లియరెన్స్ లభించడం పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ప్రాజెక్టుకు పూర్తి స్థాయిలో సహకరించి, అనుమతులు మంజూరు చేసినందుకు కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర రక్షణ శాఖ , ఇండియన్ ఆర్మీకి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మూసీ నది పునరుజ్జీవనం , రివర్‌ఫ్రంట్ అభివృద్ధి విజన్‌లో గాంధీ సరోవర్ ప్రాజెక్ట్‌కు అనుమతులు రావడం ఒక కీలక మైలురాయి అని అభివర్ణించారు. బాపు ఘాట్ పరిసర ప్రాంతాలలో ఈ ప్రాజెక్ట్ పనులు ప్రారంభం కావడం వల్ల మూసీ పరివాహక ప్రాంత రూపురేఖలు మారిపోతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మూసీ నది పరివాహక ప్రాంతాన్ని కేవలం ఒక నదిలా కాకుండా.. అద్భుతమైన పర్యావరణ, సాంస్కృతిక , గొప్ప ప్రజా ఆస్తిగా మార్చడమే తెలంగాణ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా హైదరాబాద్ నగరానికి ఒక సరికొత్త పర్యాటక హంగులు తోడవుతాయని, పర్యావరణ రక్షణకు కూడా ఇది ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. కేంద్ర రక్షణ శాఖ ఇచ్చిన ఈ గ్రీన్ సిగ్నల్‌తో గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ పనులు మరింత వేగంగా ముందుకు సాగనున్నాయి.మూసీ పునరుజ్జీవం, రివర్ ఫ్రంట్ అభివృద్ధి విజన్‌లో ఇదో మైలురాయ న్నారు. మూసీ పరివాహక ప్రాంతాన్ని పర్యావరణ, సాంస్కృతిక, ప్రజా ఆస్తిగా మార్చడమే లక్ష్యమని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# రియల్ మాఫియా లీడర్‌గా రేవంత్



## మాఫియా నాయకుడిగా రేవంత్ వ్యవహార శైలి

## కెసిఆర్‌ను తిట్టడమే పనిగా పాలన సాగిస్తున్నారు

## మల్కాజిగిరి కార్యకర్తల సమావేశంలో కెటిఆర్ విమర్శలు

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** రేవంత్ రెడ్డి అబద్ధాలు చెప్పి, మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. మల్కాజ్‌గిరి నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ కొద్ది రోజుల్లోనే ప్రజలు పడుతున్న ఇబ్బందులను ప్రస్తావిస్తూ, ప్రభుత్వాన్ని ఒక మాఫియాతో పోల్చారు. ప్రభుత్వం ఏర్పడి ఇన్ని రోజులవుతున్నా ఇచ్చిన గ్యారంటీల ఊసే లేదు. దీనిపై ముఖ్యమంత్రిని ప్రశ్నిస్తే అడ్డమైన తిట్లు తిడుతున్నారు. వంద రోజుల్లో పిల్లలు పుడతారా అంటూ వింత మాటలు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్‌ను తిట్టుకుంటూ తిరిగితే చాలు, పాలన చేయనక్కర్లేదు అనే చందాన సీఎం వ్యవహార శైలి ఉందని విమర్శించారు. గత ప్రభుత్వం చేసిన పనులకు రిబ్బన్లు కట్ చేయడానికి సీఎం తన జేబులో కత్తెర పెట్టుకుని తిరుగుతున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర అభివృద్ధి శూన్యమైందని, కేవలం అప్పులే పెరిగిపోయాయని కేటీఆర్ ఆరోపించారు. ఈ కొద్ది కాలంలోనే ప్రభుత్వం దాదాపు 4 లక్షల కోట్ల రూపాయల అప్పు చేసిందని పేర్కొన్నారు. హైదరాబాద్ నగరంలో పేదలకు ఒక్క ఇల్లు కూడా కట్టి ఇవ్వలేదు గాని, 'హైడ్రా' పేరుతో ఉన్న ఇళ్లను మాత్రం నిర్దాక్షయంగా కూల్చుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులను 'దండుపాళ్యం ముఠా'తో పోల్చిన ఆయన, ఈ ప్రభుత్వాన్ని ఒక మాఫియా నడుపుతోందని, ఆ మాఫియాలో రేవంత్ రెడ్డి ఒక పిల్ల నాయకుడు అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

రాష్ట్రంలో రైతుల పరిస్థితి మరీ దారుణంగా తయారైందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రభుత్వం దగ్గర గోనెసంచులు కూడా లేవని, ఆ సంచులన్నీ ఢిల్లీకి పోతున్నాయని విమర్శించారు. రైతులకు ఇవ్వాల్సిన 'రైతుబంధు' డబ్బు బంద్ అయిపోయిందని, ఆ పైసలన్నీ రాహుల్ గాంధీ ఖాతాలో 'టింగ్ టింగ్' అని పడుతున్నాయని ఆరోపించారు. ప్రస్తుతం పరిస్థితి ఎంత దారుణంగా ఉందంటే, రైతులు ధాన్యం కుప్పలపైనే ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు.

కాంగ్రెస్ పాలనలో ప్రజలకు మంచి, చెడు ఏంటో పూర్తిగా అర్థమైందన్న కేటీఆర్, కేసీఆర్‌ను మళ్లీ అధికారంలోకి తీసుకురావడానికి ప్రజలంతా కథానాయకులు కావాలని పిలుపునిచ్చారు. మల్కాజ్‌గిరి ప్రజలు , బిఆర్ఎస్ కార్యకర్తలు ఎటువంటి రౌడీలు, గుండాలకు భయపడాల్సిన అవసరం లేదని, పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పరంగా నిలబడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## కేంద్రం నిర్ణయం మేరకే కొంటే మీరెందుకు?

### మీడియా సమావేశంలో ప్రభుత్వంపై హరీష్ విమర్శలు



**ప్రజా దీవెన, సిద్దిపేట :** కేంద్రం కనీస మద్దతు ధర నిర్ణయించిన పంటలను మాత్రమే కొంటామంటే ఇక మీరెందుకని అధికార కాంగ్రెస్ పార్టీ నేతలను బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు సూటిగా ప్రశ్నించారు. పేపర్ లెస్ కేబినెట్ అన్నారని.. కానీ మీది విశ్వాసం లేని కేబినెట్ అని అభివర్ణించారు. మీది విశ్వాఘాతుక ప్రభుత్వమని రేవంత్ రెడ్డి సర్కారుపై నిప్పులు చెరిగారు. పంట కొనుగోలుపై కాంగ్రెస్ సర్కార్ చేతులెత్తేసిందని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదినం నాడు రైతులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విషం కక్కారని మండిపడ్డారు. శుక్రవారం సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వరంగల్‌లో రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ ప్రకటించారని గుర్తు చేశారు. ఆయన జన్మదినం రోజే ఆ డిక్లరేషన్‌ను తెలంగాణ సీఎం బొందపెట్టారని హరీశ్ రావు విమర్శించారు. ధాన్యం ఏదైనా కనీస మద్దతు ధరతోపాటు బోనస్ కూడా ఇస్తామని నాడు రాహుల్ గాంధీ వరంగల్ వేదికగా ప్రకటించారని గుర్తు చేశారు. కానీ అందుకు భిన్నంగా కేంద్రం చెప్పిందే కొంటాం.. ఎంత కొనమంటే అంతే కొంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే తెలిపారు. తన బాధ్యత నుంచి తప్పించుకుంటుందంటూ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం కొన్నా కొనకపోయినా.. అన్ని పంటలు కొన్నది కేసీఆర్ ప్రభుత్వమని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తన నిర్ణయం మార్చుకోవాలని ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. కేంద్రం ఎంఎస్‌పి ప్రకటిస్తుంది తప్ప మక్కలూ, జొన్నలు కొనదా? అని అసహనం వ్యక్తం చేశారు. పప్పు దినుసులు, వేరుశనగ 25 శాతం మాత్రమే కేంద్రం కొనుగోలు చేస్తుందన్నారు. అంటే మిగతా పంటను రైతులు బయట అమ్ముకోవాలా? అని ప్రభుత్వాన్ని ఆయన నిలదీశారు. దళారుల దయాదక్షిణ్యంపై రైతులు ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొందని హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. 50 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కేంద్రం కొంటుందని.. మిగతా పంటను రైతులు ఏం చేయాలని ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలంటున్న రైతులకు ప్రభుత్వం భరోసా ఇస్తుందా అని అడిగారు. తడి గుడ్డతో రైతుల గొంతును రేవంత్ రెడ్డి ప్రభుత్వం కోస్తుందన్నారు. రైతులు జీవితాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెలగాటం ఆడుతున్నాయన్నారు. ఎకరాకు రెండు బస్తాల యూరియా మాత్రమే.. అదీ నెలకు ఒకటి చొప్పున ఇస్తారట అంటూ ఆయన ఆందోళన చెందారు. రైతులంటే మీకు ఎందుకు ఇంత చిన్నచూపు అని మంత్రులను ఆయన ప్రశ్నించారు. యూరియా ఇచ్చే తెలివి కూడా లేదా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. మిర్చి రైతులు ఎకరాకు ఐదారు యూరియా బస్తాలు వాడుతారని.. మరి మీరు రెండే ఇస్తే మిగతాది ఎట్లా అని ప్రశ్నించారు. కేంద్రం 30 శాతం యూరియా ధరలు పెంచిందని వివరించారు. రెండు బస్తాల ఆలోచన విరమించుకోవాలని ప్రభుత్వానికి ఆయన హితవు పలికారు. 45 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయిల రైతు బంధు ఇస్తామన్నారని.. 90 రోజులు అయ్యిందని.. ఇప్పటికీ రైతుల ఖాతాల్లో నగదు మొత్తం పడలేదని విమర్శించారు. ఎకరాకు రూ.15 వేలు అన్నారని చెప్పారు. 2024-25 వానాకాలం పంటకు ఒక్క రూపాయి ఇవ్వలేదని.. పూర్తిగా ఎగ్గొట్టారని తెలిపారు.

ల్గ÷తుబంధు కింద కాంగ్రెస్ ప్రభుత్వం మొత్తం 5 పంటలకు రైతులకు రూ.29,358 కోట్లు బకాయి పడ్డిందని అన్నారు. రైతు బీమా ఆగలేదని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల చెప్పారని గుర్తు చేశారు. మరి ఈ ఏడాది జనవరి నుంచి నేటి వరకు రైతు బీమా ఆగిందా? లేదా చెప్పాలని మంత్రులను ఆయన బల్ల గుద్ది ప్రశ్నించారు. దీనిపై చర్చకు ఏ ఊరుకైనా పోదాం వస్తారా అని మంత్రులకు ఆయన సవాల్ విసిరారు.

మొత్తం రాష్ట్రంలో 7,600 మందికి బీమా రాలేదని గణాంకాలతో సహా హరీశ్‌రావు వివరించారు. ఎందుకు భీమా రావడం లేదంటే.. ప్రభుత్వం ప్రీమియం కట్టలేదన్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో గురువారం మీరు కేబినెట్‌లో చేసిన తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అన్ని పంటలు యథావిధిగా కొనుగోలు చేయాలని ప్రభుత్వానికి స్పష్టం చేశారు. తప్పుడు నిర్ణయం తీసుకున్నందుకు రైతులకు క్షమాపణ చెప్పాలని రేవంత్ సర్కార్‌ను హరీశ్ రావు డిమాండ్ చేశారు.

# మళ్ళీ శాంతి సందిగ్ధం

### స్విట్జర్లాండ్‌లో శుక్రవారం జరగాల్సిన చర్చలు వాయిదా..

### లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులే కారణం?



**వాషింగ్టన్ :** అమెరికా-ఇరాన్ శాంతి ఒప్పందం మళ్లీ సందిగ్ధంలో పడింది. రెండు దేశాల ప్రతినిధుల మధ్య స్విట్జర్లాండ్‌లో శుక్రవారం జరగాల్సిన సమావేశం వాయిదా పడింది. గురువారం రాత్రి లెబనాన్‌పై ఇజ్రాయెల్ వైమానిక దాడులతో విరుచుకుపడింది. ఈ దాడుల్లో 18 మంది మరణించారు. దీంతో చర్చలపై ఇరాన్ వెనక్కి తగ్గినట్లు తెలిసింది. సమావేశం వాయిదా పడిన విషయాన్ని అమెరికా, ఇరాన్‌తోపాటు స్విట్జర్లాండ్ కూడా ధ్రువీకరించింది. తన ఇజ్రాయెల్ పర్యటనను వాయిదా వేసుకున్నట్లు అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ గురువారం (స్థానిక కాలమానం) వెల్లడించారు. చర్చలకు ఏర్పాట్లు చేయటం ఊహించినంత తేలికైన విషయం కాదని అమెరికా అధ్యక్ష కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. చర్చలపై ఏవైనా నిర్మాణాత్మక నిర్ణయాలు ఉంటే త్వరలో మీడియాకు వెల్లడిస్తామని తెలిపింది. బుర్గెన్‌స్టాక్ రిసార్ట్‌లో శుక్రవారం జరగాల్సిన చర్చలు, శాంతి ఒప్పంద కార్యక్రమం వాయిదా పడినట్లు స్విట్జర్లాండ్ ప్రకటించింది. అందుకు గల కారణాలను మాత్రం తెలపలేదు. చర్చల వాయిదాపై ఇరాన్ నాయకత్వం నేరుగా స్పందించలేదు. అయితే, ఎంవోయూను అమెరికా అమలుచేసి విశ్వాసం కలిగిస్తేనే చర్చలు ముందుకు సాగుతాయని ఇరాన్ మీడియా సంస్థ టాస్నిమ్ న్యూస్ స్పష్టంచేసింది. తమ ప్రతినిధులు ఎవరూ స్విట్జర్లాండ్ వెల్లడం లేదని పేర్కొంది. అపనమ్మకం ఉన్నచోట శాంతి సాధ్యం కాదని తేల్చిచెప్పింది. 60 రోజులపాటు కాల్పుల విరమణ పాటించేందుకు ఉద్దేశించిన అవగాహన ఒప్పందంపై అమెరికా, ఇరాన్ అధ్యక్షులు ట్రంప్, మసౌద్ పెజెష్కియాన్ బుధవారం వర్చువల్‌గా సంతకాలు చేసిన విషయం తెలిసిందే. ఈ ఒప్పందంపై రెండు దేశాల ప్రతినిధులు ముఖాముఖి సమావేశం అయ్యేందుకు స్విట్జర్లాండ్‌లో ఏర్పాట్లు చేశారు.

### లెబనాన్ మొత్తం తగలబడాల్సిందే

ఇరాన్-అమెరికా శాంతి ఒప్పందంతో తమకు సంబంధం లేదని ప్రకటించిన ఇజ్రాయెల్.. గురువారం రాత్రి దక్షిణ లెబనాన్‌పై విచ్చలవిడిగా దాడులు చేసింది. హెజ్బొల్లా ఉగ్రవాదులు మొదట దాడిచేసినందునే తాము వైమానిక దాడులు చేయాల్సి వచ్చిందని పేర్కొంది. హెజ్బొల్లా మౌలిక వసతులను ధ్వంసం చేసినట్లు తెలిపింది. ఈ దాడుల్లో 18 మంది ప్రాణాలు కోల్పోయినట్లు లెబనాన్ నేషనల్ న్యూస్ ఏజెన్సీ వెల్లడించింది. తమ సైనికులు కూడా నలుగురు మృతిచెందినట్లు ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. కాగా, ఇజ్రాయెల్ అంతర్గత భద్రతా శాఖ మంత్రి బెన్ గ్విర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. లెబనాన్ మొత్తం తగలబడాల్సిందే. ఇజ్రాయెల్ తల్లుల ప్రతి కన్నీటి బొట్టుకు వెయ్యిమంది లెబనాన్ తల్లులు కన్నీరు కార్చాల్సిందే. మా బిడ్డలు చిందించిన రక్తానికి బదులు తీర్చుకుంటాం' అని పేర్కొన్నారు. కాగా, కాల్పుల విరమణకు ఇజ్రాయెల్-హెజ్బొల్లా శుక్రవారం అంగీకరించాయి. అమెరికా, ఖతార్, ఇరాన్ మధ్యవర్తిత్వంతో ఈ ఒప్పందం కుదిరింది. శుక్రవారం సాయంత్రం 4 గంటల నుంచి ఇది అమల్లోకి వచ్చినట్లు అమెరికా అధికారులు ప్రకటించారు.

### ఇరాన్ పని అయిపోయింది: ట్రంప్

తాము చేపట్టిన సైనిక చర్యతో ఇరాన్ పూర్తిగా బలహీనపడిందని ట్రంప్ అన్నారు. ఈ అంశంపై శుక్రవారం ఆయన ట్రూత్ సోషల్‌లో వరుస పోస్టులు పెట్టారు. 'యుద్ధంతో ఇరాన్ పని అయిపోయింది. ఇప్పుడు ఆ దేశానికి నౌకాదళం లేదు, వైమానిక దళం లేదు. రాడార్లు, విమాన విధ్వంసక వ్యవస్థల వంటివి ఏమీ లేవు. కానీ, మా రాజకీయ ప్రత్యర్థులు మాత్రం 4నెలల క్రితం కంటే ఇప్పుడే ఇరాన్ శక్తిమంతంగా ఉందని అంటున్నారు. ఎంతటి మూర్ఖులు!' అని ఎద్దేవా చేశారు.

## పర్యావరణ పరిరక్షణతో ప్రజలకు ఆరోగ్యం

### భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్

**కొత్తగూడెం,జూన్19 :** పర్యావరణం పచ్చదనంతో పరిశుభ్రంగా ఉండాలంటే ప్రజలకు ఉపయోగపడే వివిధ రకాల మొక్కలు నాటి సంరక్షణ బాధ్యత తీసుకుంటే మానవాళికి ఎలాంటి అనారోగ్యాలు దరిచేరవని భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. శుక్రవారం బూర్గంపహాడ్ మండలంలోని మండల పరిషత్, ఫారెస్ట్, ఐటీసీ, ఈజీఎస్ అధికారులు, సర్పంచ్ తో తన ఛాంబర్‌లో వన మహోత్సవంలో భాగంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ పారిశ్రామిక వాడగా పిలుస్తున్న సారపాక పంచాయతీ సర్పంచ్ ఆధ్వర్యంలో వనమహోత్సవంలో భాగంగా ఏడాదికి 25 వేల మొక్కల చొప్పున నాలుగేళ్లకు లక్ష మొక్కలు నాటడమే లక్ష్యంగా పెట్టుకోవాలని, ఇందుకు అన్నిశాఖల అధికారులు కృషి చేయాలన్నారు. సారపాకలో ఖాళీ ప్రదేశాలు, గోదావరి పరివాహక ప్రాంతాల్లో ప్రజలకు ఉపయోగపడే వివిధ రకాల మొక్కలను నాటి సంరక్షించే బాధ్యత తీసుకునేలా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. అటవీ శాఖతో పాటు ఐటీసీ పీఎస్పీడీ, ఈజీఎస్ శాఖల అధికారులు పంచాయతీకి మొక్కలను అందించి ఈ లక్ష్యాన్ని అనుకున్న సమయానికి పూర్తి చేయాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రజల భాగస్వామ్యంతో ముందుకు వెళ్లాలని సారపాక పంచాయితీయే కాకుండా గ్రామాల్లో, ప్రభుత్వ కార్యాలయాల ఆవరణల్లో ప్రాణ వాయువును ప్రసాదించే మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలన్నారు. మొక్కలు విరివిగా నాటి వాటిని సంరక్షించినప్పుడే మానవాళికి స్వచ్ఛమైన ఆక్సిజన్‌ను అందిస్తాయని, దీంతో ఎలాంటి అనారోగ్యాలు దరిచేరవన్నారు. పారిశ్రామిక ప్రాంతాలతో పాటు గ్రామాలు పచ్చదనంతో కళకళలాడాలని దీనికి ప్రజలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ జమలారెడ్డి, ఫారెస్ట్ డీఆర్ఓ దారావత్ కృష్ణ, ఐటీడీఏ పరిపాలనాధికారి సున్నం రాంబాబు, ఐటీసీ డిప్యూటీ జీఎం విశ్వనాథం, ఈజీఎస్ ఏపీఓ విజయలక్ష్మి, సర్పంచ్ గుగులోత్ కిషోర్‌నాయక్, బీట్ ఆఫీసర్ భీమ్చంద్ పాల్గొన్నారు.

## పెనుభూతంగా అనుమానం

### పసికందును బలి తీసుకున్న తండ్రి.. భార్యపై అనుమానంతో చిన్నారి హత్య

**నిజామాబాద్,జూన్19 :** నిజామాబాద్ పట్టణంలో దారుణ ఘటన వెలుగు చూసింది. రెండు నెలల చిన్నారిని కన్నతండ్రే అత్యంత దారుణంగా నరికి చంపడం కలకలం రేపింది. భార్యపై అనుమానంతో పిల్లాడు తనకు పుట్టలేదన్న అనుమానంతో నిందితుడు ఈ ఘాతుకానికి పాల్పడటం కలకలం రేపుతోంది. మహారాష్ట్రలోని నయాగావ్‌కు చెందిన యువరాజ్, నిజామాబాద్‌లోని అశోక్‌నగర్ కాలనీకి చెందిన ప్రియాంక ఏడాది కిందట వివాహం చేసుకున్నారు. కొన్ని నెలలపాటు వారి బంధం అన్యోన్యంగా సాగింది. ఆ తర్వాత ప్రియాంకపై యువరాజ్ అనుమానం పెంచుకోవడం ప్రారంభించాడు. ప్రియాంకను అనుమానిస్తూ ప్రతిరోజూ వేధించడం మొదలుపెట్టాడు. మరోవైపు ఆమె గర్భం దాల్చడంతో వేధింపులు మరింత పెరిగాయి. ఇటీవల పుట్టింటికి వచ్చిన బాధిత తల్లి పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. అయితే, చిన్నారి తనకు పుట్టలేదంటూ ప్రియాంక కుటుంబ సభ్యులతో పలుమార్లు యువరాజ్ గొడవకు దిగాడు. ఈ నేపథ్యంలోనే జూన్ 17న బుధవారం చిన్నారిని ఇంటి నుంచి తీసుకెళ్లిపోయాడు. అనంతరం నిర్మానుష్య ప్రదేశంలో బాలుడిని కత్తితో పలుమార్లు నరికి హత్య చేశాడు. ఆ తర్వాత మృతదేహాన్ని రైల్వే పట్టాల పక్కన పడేసి పరారయ్యాడు. సాయంత్రం అయినా భర్త, కుమారుడు ఇంటికి రాకపోవడంతో బాధితురాలు పోలీసులను ఆశ్రయించింది. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడు కోసం గాలింపు చర్యలు చేపట్టి శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. అనంతరం చిన్నారి మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. బాలుడి మృతితో ప్రియాంక, ఆమె కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాం నింపింది. యువరాజ్ కిరాతక చర్యపై పట్టణవాసులు తీవ్రంగా నిరసించారు. కఠినంగా శిక్షించాలని కోరారు.

## వచ్చే ఎన్నికల్లో మళ్లీ బిఆర్ఎస్‌దే అధికారం

### కెసిఆర్ సిఎం కావడం ఖాయం... మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్



**నారాయణపేట,జూన్19 :** రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం, కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం ఖామమని మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. నారాయణపేట జిల్లా కొడంగల్ రాఘవేంద్ర ఫంక్షన్ హాల్‌లో కొడంగల్ నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు , సర్‌పై అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పట్నం నరేందర్ రెడ్డి, మెతుకు ఆనంద్, కొప్పుల మహేష్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జెండాను మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ ఎగురవేసి కార్యకర్తలనుద్దేశించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఓటర్ల సవరణ జాబితా తయారి కార్యక్రమంలో ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త భాగస్వాములు కావాలని సూచించారు . దేశంలో అత్యధిక సభ్యత్వం కలిగిన పార్టీలలో బీఆర్ఎస్ ఒకటిగా నిలిచిందని తెలిపారు. పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ నాయకత్వంలో ప్రతి జిల్లాలో పార్టీ కార్యాలయాలు ఏర్పాటు చేయడంతో పాటు ఢిల్లీలో తెలంగాణ భవన్ నిర్మించారని గుర్తుచేశారు. భూమి ఉన్నంత వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజలతో కలిసి ఉంటుందని పేర్కొన్నారు. అభివృద్ధితో పాటు కార్యకర్తల సంక్షేమం, గౌరవం కూడా ముఖ్యమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన అనేక హామీల అమలులో విఫలమైందని ఆరోపించారు. రైతుబంధు, రుణమాఫీ, పెన్షన్ల పెంపు, బీసీ వర్గాలకు ఇచ్చిన హామీలు, గొల్ల కురుమల అభివృద్ధి పథకాల అమలుపై ప్రశ్నలు లేవనెత్తారు. రైతులు, మహిళలు, బలహీన వర్గాల సమస్యలను ప్రభుత్వం సమర్థవంతంగా పరిష్కరించడంలో విఫలమైందని విమర్శించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనులను పూర్తి చేయాలన్నారు. స్వంత జిల్లాకు అధిక నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. పార్టీ కార్యకర్తలపై వేధింపులు, అక్రమ కేసులను ఆపి, అభివృద్ధిపై దృష్టి పెట్టాలన్నారు. కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

ప్రజా దీవెన
సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

# ఆకుపచ్చని నార్కట్‌పల్లి కోసం మొక్కలు నాటి రక్షించాలి

## నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పిలుపు





**ప్రజా దీవెన, నార్కట్‌పల్లి:** భూమి ని కాపాడుకుందాం రేపటి తరానికి పచ్చని భవిష్యత్తును గిఫ్ట్‌గాఇద్దాం ఇదే నినాదంతో నార్కట్‌పల్లి మం డల కేంద్రం శుక్రవారం సరికొత్త ప చ్చదనానికి వేదికైంది. వనమహో త్సవంలో భాగంగా ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం స్వయంగా రంగంలోకి దిగి మొక్క లు నాటారు. కేవలం మొక్కలు నా టడమే కాకుండా పర్యావరణ పరి రక్షణ అనేది ప్రతి ఒక్కరి డ్యూటీ అని నొక్కి చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ మనం పీల్చే గాలి, తాగే నీరు స్వచ్ఛంగా ఉండాలంటే ఈరోజు మనం నాటే మొక్కే రేపు శ్రీరామరక్ష. భవిష్యత్ తరాలు హ్యా పీగా బతకాలంటే ప్రతి ఒక్కరూ ఒ క మొక్కను దత్తత తీసుకుని కా పాడాలి. ప్రభుత్వం చేపడుతున్న హరిత యజ్ఞంలో ప్రజలంతా భా గ స్వాములు కావాలని పిలుపుని చ్చారు. కేవలం ఫోటోలకే పరిమి తం కాకుండా ప్రతి మొక్కనూ సం రక్షించేలా స్థానికులకు బాధ్యతలు అప్పగించారు ఈ గ్రీన్ ఛాలెంజ్‌లో స్థానిక ప్రజాప్ర తినిధులు, అధికారులు, పార్టీ శ్రే ణులు మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని హల్చల్ చేశారు.

## నకిరేకల్ నడిబొడ్డున రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**నకిరేకల్:** నకిరేకల్ మెయిన్ సెంట ర్ కాంగ్రెస్ శ్రేణుల నినాదాలు, అభి మానుల కోలాహలంతో మార్మో గి పోయింది. కాంగ్రెస్ అగ్రనేత, భావి భారత ప్రధాని శ్రీ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను నియోజకవర్గ వ్యాప్తంగా పండగలా నిర్వహించా రు. ఈ సంబరాలకు ప్రభుత్వ విప్ వేముల వీరేశం ముఖ్య అతిథిగా హాజరై, కేక్ కట్ చేసి జోష్ నింపా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ రాహుల్ గాంధీపై ప్రశంసల జల్లు కురిపించా రు.దేశ ప్రజల కష్టాలను తన కష్టా లుగా భావించి, నిరంతరం పోరా డుతున్న అసలు సిసలైన యువ నాయకుడు రాహుల్ గాంధీ. ప్రజా స్వామ్యాన్ని కాపాడటంలో ఆయ న చూపిస్తున్న తెగువ దేశానికే ఆ దర్శం అని కొనియాడారు. కేక్ కట్ చేసిన అనంతరం ఎమ్మె ల్యే స్వయంగా కార్యకర్తలకు, ప్రజ లకు స్వీట్లు తినిపించి ఆనందాన్ని పంచుకున్నారు. కాంగ్రెస్ సీనియర్ లీడర్స్, యూత్ కాంగ్రెస్, మహిళా విభాగం నాయకులు, వేలాది మం ది అభిమానులు ఈ బర్త్‌డే సెల బ్రే షన్స్‌లో పాల్గొని ప్రోగ్రామ్‌ను గ్రాండ్ సక్సెస్ చేశారు.

# "సాదాబైనామాకు లంచం అడిగిన చిత్తలూరు జీపీవో రజిత సస్పెండ్"

## కలెక్టర్ చంద్రశేఖర్ ఉత్తర్వులు



**శాలిగౌరారం :** సాదాబైనామా క్రమబద్ధీకరణ విషయంలో రైతుల నుంచి ఎకరాకు 20 వేల రూపాయల చొప్పున లంచం డిమాండ్ చేసిన చిత్తలూరు జిపివో రజితను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు. సాదాబైనామా క్రమబద్ధీకరణ పనుల కోసం వచ్చిన రైతుల నుంచి జీపీవో రజిత లంచం డిమాండ్ చేసినట్లు ఫిర్యాదులు అందాయి. విషయం తెలుసుకున్న ఉన్నతాధికారులు విచారణ జరిపారు. విచారణలో ఆరోపణలు రుజువు కావడంతో కలెక్టర్ చంద్రశేఖర్ వెంటనే రజితను సస్పెండ్ చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ సేవల పేరుతో ప్రజల నుంచి ఎలాంటి అదనపు చెల్లింపులు తీసుకోకూడదని, ఒకవేళ ఎవరైనా లంచం అడిగితే తమకు ఫిర్యాదు చేయాలని కలెక్టర్ హెచ్చరించారు. ప్రజాసేవలో నిర్లక్ష్యం, అవినీతికి తావులేదని, అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. ఈ ఘటనతో శాలిగౌరారం మండలంలో కలకలం రేగింది. సాదాబైనామా దారుల్లో రైతులు ఊపిరి పీల్చుకున్నారు.

# మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులుగా సిరుపంగి రాములు





**శాలిగౌరారం :** రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం శాలిగౌరారం మండల శాఖ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలం లోని నూలగడ్డ కొత్తపెల్లి గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ సిరుపంగి రాములును అధ్యక్షుడిగా, బాలిశెట్టిగూడెం గ్రామానికి చెందిన మక్క బుచ్చిరాములును ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా 17 మందిని ఎంపిక చేశారు. కొత్త కమిటీ రైతు కూలీల సమస్యల పరిష్కారం, కనీస వేతనాల అమలు, పథకాల లబ్ధి కోసం కృషి చేస్తుందని నూతన అధ్యక్షుడు సిరుపంగి రాములు తెలిపారు. రైతు కూలీలందరూ సంఘంలో సభ్యులుగా చేరి ఉద్యమంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

# రోడ్లకు ఇరువైపులా చెట్లకొమ్మలను వెంటనే తొలగించాలి




## నల్లగొండ కలెక్టర్ చంద్రశేఖర్ కీలక ఆదేశాలు

**ప్రజా దీవెన, నల్లగొండ:** రోడ్డు ప్ర మాదాల నివారణలో భాగంగా జి ల్లాలోని అన్ని రహదారులకు ఇరు వైపులా ఉండే చెట్ల కొమ్మలు, ము ళ్లపొదల వల్ల ప్రమాదాలు సంభ వించకుండా వాటిని తొలగిం చా ల ని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదే శించారు. శుక్రవారం కలెక్టర్ కార్యా లయ సమావేశ మందిరంలో నిర్వ హించిన జిల్లా స్థాయి రహదారి భ ద్రత కమిటీలో ఆయన మా ట్లాడు తూ రహదారుల పక్కన ఉండే చె ట్ల కొమ్మలు రహదారుల పైకి రావ డం వల్ల ప్రమాదాలు జరుగు తు న్నాయని, వీటిని దృష్టిలో ఉం చు కొని చెట్ల కొమ్మలను తొలగించా ల ని, ఎట్టి పరిస్థితుల్లో చెట్లు కొట్ట వ ద్దని చెప్పారు. అలాగే ఎక్కడ ర హదారులు కోతకు గురి కాకూడద ని, ప్రత్యేకించి గ్రామాలకు అనుసం ధానంగా ఉండే రహదారులు ఎక్క డ కోతకు గురి కావడానికి వీలులే దని అన్నారు. నల్గొండ జిల్లా కేం ద్రం నుండి దేవరకొండ వెళ్లే రహ దారిపై కనగల్ నుండి దేవరకొండ వరకు అనేక గుంతలు ఉన్నాయ ని, వాటిని చదును చేయాలని ఆ దేశించారు. ఇసుక వాహనాలు, ట్రాక్టర్లు, ఇతర వాహనాలకు వెను క, ముందు తప్పనిసరిగా రిఫ్లెక్టర్లు ఏర్పాటు చేయాలని ,అలాగే పేర్లు సూచించే బోర్డులను ఏర్పాటు చే యాలని ఆదేశించారు. పరిశ్రమలు ఉండే చోట రాంగ్ రూట్లో కార్మికు లు రహదారిని దాటి ప్రమాదాలకు గురికాకుండా సంబంధిత పరిశ్రమ ల యాజమాన్యంతో మాట్లాడి గ్రా మస్తులకు అవగాహన కల్పించాల ని ఆదేశించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మా ట్లాడుతూ నల్గొండ జిల్లా కేంద్రంతో పాటు, జిల్లాలోని 65వ జాతీయ ర హదారి, ఇతర రహదారులపై రో డ్డు ప్రమాదాలు జరిగేందుకు ఆ స్కారం ఉన్న బ్లాక్ స్పాట్లు ,వాటిని నివారించేందుకు తీసుకునే చర్య లు, తదితర అంశాలను పవర్ పా యింట్ ప్రజెంటేషన్ ద్వారా వివ రించారు. పరిశ్రమల వద్ద, ము ఖ్యంగా చిట్యాల వద్ద రాంగ్ రూట్లో కార్మికులు రోడ్డు దాటడం వల్ల ప్ర మాదాలు జరుగుతున్నాయని, వా టిని నివారించేందుకు తప్పనిసరి గా అవగాహన కార్యక్రమాలు ని ర్వహించాలని సూచించారు. స్థానిక సంస్థల ఇన్చార్జ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, డిఆర్ఓ ద శరథ్, అడిషనల్ ఎస్పీ రమేష్, ఆ ర్ అండ్ బిఈఈ శ్రీధర్ రెడ్డి, సం బంధిత అధికారులు సమావేశానికి హాజరయ్యారు.

# నల్లగొండ జిల్లాలో ఘోర రోడ్డుప్రమాదం

## ముగ్గురు అక్క డికక్కడే దుర్మరణం

**ప్రజా దీవెన, పెద్దవూర:** ఆ శుక్ర వా రం ఉదయం ఎప్పటిలాగే ప్రశాం తంగా మొదలైంది.. కానీ ఆ రహ దారిపై మాత్రం కాసేపట్లోనే ఒక ఘోర విషాదం ముంచుకొచ్చింది. పెద్దవూర మండలం రామన్నగూ డెం స్టేజి సమీపంలో జరిగిన ఒక భయానక రోడ్డు ప్రమాదం ముగ్గురి ప్రాణాలను క్షణాల్లో గాల్లో కలిపే సింది.రహదారిపై వేగంగా దూ సు కొస్తున్న రెండు కార్లు రామన్నగూ డెం స్టేజి వద్దకు రాగానే ఊహించ ని విధంగా ఒకదానికొకటి బలంగా ఢీకొన్నాయి. ఆ ధాటికి కార్ల ముం దుభాగాలు నుజ్జునుజ్జయ్యాయి. ప్రమాదం జరిగిన తీవ్రతకు రెండు కార్లలో ప్రయాణిస్తున్న వారిలో ము గ్గురు వ్యక్తులు తీవ్ర గాయాలతో అ క్కడికక్కడే (స్పాట్ లోనే) ప్రాణా లు కోల్పోయారు.

### క్షతగాత్రుల ఆర్తనాదాలు

ప్రమాదం జరిగిన వెంటనే పెద్ద శ బ్దం రావడంతో స్థానికులు ఒక్కసా రిగా దిగ్భ్రాంతికి గురయ్యారు. ఏం జరిగిందోనని పరుగున ఘటనా స్థ లానికి చేరుకున్నారు. అప్పటికే అ క్కడ రక్తసిక్తమైన దృశ్యాలు, కా ర్ల లో నలిగిపోయి ప్రాణాల కోసం కొ ట్టుకుంటున్న మరో ముగ్గురి ఆర్త నాదాలు వారిని కలచివేసాయి.

స్థానికులు ఏమాత్రం ఆలస్యం చే యకుండా చాకచక్యంగా వ్యవ హరించడం గమనార్హం. వెంటనే పోలీసులకు సమాచారం అందిం చారు.'108' అంబులెన్స్‌కు ఫోన్ చేసి రప్పించారు.క్షతగాత్రులను కా ర్ల శిథిలాల నుంచి బయటకు తీసి, అత్యవసర చికిత్స కోసం ఆసు ప త్రికి తరలించారు.

### దర్యాప్తు ముమ్మరం చేసిన పోలీ సులు

సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరు కుని పరిస్థితిని సమీక్షించారు. మృ తదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం తరలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. అతి వే గమే ఈ ప్రమాదానికి కారణమా? లేక మరేదైనా సాంకేతిక లోపమా? అనే కోణంలో పోలీసులు ఆరా తీ స్తున్నారు. మృతులు ఎవరు? వా రు ఎక్కడి నుంచి వస్తున్నారు? అ నే పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# పెద్దవూర ప్రమాద స్థలాన్ని స్వయంగా పరిశీలించిన ఎస్పీ



**ప్రజా దీవెన, పెద్దవూర:** నల్లగొండ జిల్లా పెద్దవూర మండలం రామన్న గూడెం స్టేజ్ సమీపంలో జరిగిన ఒక ఘోర రహదారి ప్రమాదం నల్లగొండ జిల్లాను దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ప్రమాదంలో ము గ్గురు ప్రాణాలు కోల్పోగా, మరో ముగ్గురు తీవ్ర గాయాలతో ఆసు పత్రిలో మృత్యువుతో పోరాడుతు న్నారు.ఘటన తీవ్రతను పరిగణన లోకి తీసుకున్న జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ స్వయంగా రంగంలో కి దిగారు. ఆయన ప్రమాద స్థలా నికి చేరుకుని క్షేత్రస్థాయి పరిశీలన జరిపారు. ప్రమాదం జరిగిన తీరు ను, వాహనాల ధ్వంసమైన స్థితిని ఎస్పీ నిశితంగా పరిశీలించారు. ర హదారి మలుపులు, లైటింగ్ వ్య వస్థ, ప్రమాదానికి దారితీసిన సాం కేతిక లేదా మానవ తప్పిదాలపై స్థానిక అధికారులతో చర్చించారు. ఈ ప్రమాదానికి గల ప్రతి చిన్న కా రణాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలి. ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి నివేదిక సమర్పించాలని ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశించారు. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పో యిన వారి వివరాలను పోలీసులు అధికారికంగా వెల్లడించారు. కాకర్ల థామస్య (51),ప్రకాష్ రావు (35) లు ఆంధ్రప్రదేశ్ పల్నాడు జిల్లా కాకర్లపాలెం గ్రామస్తులుగా, సాయి కుమార్ (20) వరంగల్ వాస్తవ్య లుగా గుర్తించగా గాయపడిన ము గ్గురిని వెంటనే నాగార్జునసాగర్ ఏ రియా ఆస్పత్రికి తరలించారు. వా రికి అత్యుత్తమ, మెరుగైన వైద్యం అందేలా చూడాలని ఎస్పీ అధికా రులను ఆదేశించారు. అలాగే మృ తుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.




ఈ ప్రమాదం నేపథ్యంలో వాహన దారుల నిర్లక్ష్యంపై ఎస్పీ శరత్ చం ద్ర పవార్ తీవ్ర ఆందోళన వ్యక్తం చే శారు. హైవేలపై ప్రయాణించేట ప్పుడు ప్రాణాలను పణంగా పెట్ట వద్దని హెచ్చరించారు. స్పీడ్ లిమి ట్స్ దాటి ప్రయాణించడం వల్లే ని యంత్రణ కోల్పోతున్నారని,రక్షణ కవచాలు తప్పనిసరి సీట్ బెల్ట్ ధ రించకపోవడం, హెల్మెట్ లేకపో వ డం మరణాల రేటును పెంచుతోం దని విచారం వ్యక్తం చేశారు.

### మద్యం మత్తులో ప్రయాణం వద్దు

డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల మీ ప్రాణా ల కే కాదు, రోడ్డుపై వెళ్లే ఇతరుల ప్రా ణాలకు కూడా ముప్పేనని, మలు పులు, జాతీయ రహదారులపై ఓ వర్‌టేక్ చేసేటప్పుడు క్షణకాలం నిగ్రహం పాటించాలని సూచించా రు. ఇదిలా ఉండగా ప్రస్తుతం ఈ ఘటనపై పోలీసులు కేసు నమో దు చేసి దర్యాప్తును వేగవంతం చే శారు. టెక్నికల్ టీమ్స్ మరియు సీ సీటీవీ ఫుటేజ్ ఆధారంగా ప్రమా దానికి గల పూర్తి కారణాలను త్వ రలోనే వెల్లడిస్తామని ఎస్పీ పేర్కొ న్నారు.

# "శాలిగౌరారంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు"



శాలిగౌరారం,జూన్ 19 : లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినాన్ని శాలిగౌరారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు.

బుధవారం మండల కేంద్రంలో శాలిగౌరారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందాల సమరం రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. రాహుల్ గాంధీ ఫోటోకు పాలాభిషేకం చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ పాదూరి శంకర్ రెడ్డి, వైస్ ఛైర్మెన్ నర్సింహా,సింగల్ విండో వైస్ ఛైర్మెన్ సీఎం రెడ్డి నాయకులు బండపల్లి కొమరయ్య, ధనుంజయ్, పరమేష్, గోపినాథ్, గణేష్, కుతాటి సోమయ్య వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కందాల సమరం రెడ్డి మాట్లాడుతూ, దేశ ప్రజల సంక్షేమం కోసం రాహుల్ గాంధీ నిరంతరం పోరాడుతున్నారని, ఆయన ఆశయాలను కొనసాగిస్తామని అన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సూర్యాపేట పోలీస్‌స్టేషన్‌ను వార్షిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**సూర్యాపేట, ప్రజాదీవెన :** జిల్లాలోని పోలీస్ స్టేషన్ల వార్షిక తనిఖీల్లో భాగంగా సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారు ఈరోజు సూర్యాపేట 1వ పట్టణ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి, క్షేత్రస్థాయిలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న ఎస్పీ గారికి డీఎస్పీ ప్రసన్నకుమార్, పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, ఎస్సైలు మరియు సిబ్బంది ఘనంగా స్వాగతం పలికి, గౌరవ వందనంతో స్వాగతం తెలిపినారు. అనంతరం సిబ్బంది నిర్వహించిన కవాతును పరిశీలించిన ఎస్పీ గారు, వారి యూనిఫామ్స్ మరియు కిట్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందితో వ్యక్తిగతంగా మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఎస్పీ గారు మొక్కలు నాటారు. అనంతరం స్టేషన్ పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి, స్టేషన్‌లోని వివిధ రకాల కీలక రికార్డులను, శాంతిభద్రతల నిర్వహణ ఫైళ్లను తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. పిర్యాదులు, కేసులు పెండింగ్ ఉంచకుండా త్వరితగతిన పూర్తి చేయాలి, కోర్టులతో సమన్వయంగా పని చేసి ఎక్కువ కేసుల్లో శిక్షలు అమలయ్యేలా కృషి చేయాలని అన్నారు. బాధితులకు రక్షణ, భద్రత కల్పించడం ప్రాథమిక విధి, బాధ్యత అన్నారు. సిబంది విధులను పర్యవేక్షణ చేయాలి సమర్థవంతంగా పని చేసేలా నైపుణ్యాలను వృద్ధి చేయాలను అన్నారు. జిల్లా కేంద్రంలో అప్రమత్తంగా ఉంటూ నేరాలను పటిష్టంగా నిరోధించాలని అన్నారు,



**20 సీసీ కెమెరాల ప్రారంభం**

ప్రజల రక్షణ మరియు ట్రాఫిక్ నియంత్రణను మరింత బలోపేతం చేయడంలో భాగంగా పట్టణ కేంద్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన మరో 20 సీసీ కెమెరాలను ఎస్పీ గారు ప్రారంభించారు. వీటిని తక్షణమే కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కేంద్రాన్ని అత్యంత సురక్షిత పట్టణంగా మార్చడమే మా ప్రాధాన్యత. ముఖ్యంగా మహిళల, విద్యార్థినుల భద్రతకు మేము అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాము. మహిళలను వేధించే వారిపై, ఆకతాయిలపై కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రస్తుతం పాఠశాలలు, విద్యాసంస్థలు ప్రారంభమైనందున, విద్యార్థినుల భద్రత పట్ల అవగాహన కల్పించేందుకు విద్యాసంస్థల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము. పోలీస్ సేవలను ప్రజలకు మరింత సులభతరం చేసేందుకు సరికొత్త విధానాన్ని అమలు చేస్తున్నాం. ప్రజల నుండి ఏదైనా ఫిర్యాదు అందిన వెంటనే పోలీసులు నేరుగా బాధితుల ఇళ్లకు వెళ్లి ఫిర్యాదులను స్వీకరిస్తున్నారు. అక్కడికక్కడే కేసులు నమోదు చేసి తక్షణ సహాయం అందిస్తున్నాం. దీనివల్ల బాధితులు పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, వారి ఇంటి వద్దకే పోలీసు సేవలను చేరవేస్తున్నాం." ప్రజలకు ఇబ్బందులు కలిగించే రౌడీషీటర్లు, భూకబ్జాదారులు, చట్టవ్యతిరేక పనులకు పాల్పడే వారిపై పూర్తిస్థాయి నిఘా ఉంచుతాం. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు. అలాగే పట్టణంలో ట్రాఫిక్ సమస్యల నివారణకు ప్రత్యేక నివారణ ప్రణాళికను సిద్ధం చేసి అమలు చేస్తున్నాం." ఈ వార్షిక తనిఖీ కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్నకుమార్, పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ మగ్దూం అలీ, ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, ఎస్సైలు ఏడు కొండలు, మహేందర్, శివతేజ, సందీప్, వెంకన్న, రహిముద్దీన, ఏఎస్సై శంకర్, మరియు స్టోర్ ఆర్ఎస్ఐ అఖిల్, డిసిఆర్బి సిబంది ఎస్ఐ యాకూబ్, ఏఎస్ఐ అంజన్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ శేఖర్ రెడ్డి, సీసీ సందీప్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**సూర్యాపేట జిల్లా కేంద్రాన్ని సురక్షిత పట్టణంగా తీర్చిదిద్దుతాం.**

**పట్టణంలో అదనంగా మరో 20 సీసీ కెమెరాల ఏర్పాటు.. కమాండ్ కంట్రోల్‌కు అనుసంధానం**

**భూకబ్జాదారులు, రౌడీషీటర్లపై నిరంతర నిఘా..**

**ట్రాఫిక్ సమస్యల నివారణకు ప్రత్యేక ప్రణాళిక ఆపరేషన్ రోప్**

**మహిళలు, విద్యార్థినుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత.. వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు**

**ఫిర్యాదులపై తక్షణ స్పందన.. బాధితుల ఇళ్లకు వెళ్లి కేసులు నమోదు, స్టేషన్ల చుట్టూ తిరిగే అవసరం లేదు.**

# రోగులకు మెరుగైన వైద్యం అందించాలి



**డాక్టర్లు నిరంతరం పేషేంట్లకు అందుబాటులో ఉండాలి**

**వేగవంతంగా జనరల్ హాస్పిటల్ నూతన భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలి**

**సూర్యాపేట జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**వైద్య సేవలు, అభివృద్ధి పనులపై సమీక్ష**

**సూర్యాపేట, ప్రజాదీవెన :** వైద్యులు నిరంతరం అందుబాటులో ఉండి హాస్పిటల్ కు వచ్చే రోగులకు మెరుగైన చికిత్స అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. సూర్యాపేట జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ఎమర్జెన్సీ వార్డులు, ఇన్-పేషెంట్ మరియు అవుట్-పేషెంట్ విభాగాలను ఆయన స్వయంగా పరిశీలించారు. వార్డులలోని రోగులతో కలెక్టర్ మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రావణ్, ఆర్ఎంఓ, వివిధ విభాగాల హెచ్.ఓ.డిలతో సమావేశమై, రోగులకు అందుతున్న వైద్య సేవలపై ప్రత్యేకంగా చర్చించారు. జనవరి నెల నుండి మే నెల వరకు ఆసుపత్రికి దాదాపు 1,12,000 కంటే ఎక్కువ మంది అవుట్-పేషెంట్లకు, అలాగే 25,000 పైగా ఇన్-పేషెంట్లకు వైద్య సేవలు అందించినట్లు కలెక్టర్ తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ప్రోగ్రాం కింద ఆసుపత్రిలో మోకాలి మార్పిడి, ఇతర ఆర్థోపెడిక్ శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రేడియాలజీ, గైనకాలజీ విభాగాల సేవలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, ముఖ్యంగా ఇక్కడి మాత శిశు కేంద్రంలో గైనకాలజీ విభాగం ఆధ్వర్యంలో ప్రసవాల సంఖ్య పెరిగినట్లు వెల్లడించారు. ఆసుపత్రికి వచ్చే రోగులందరికీ ఉచితంగా నాణ్యమైన వైద్యంతో పాటు, మందులను కూడా అందిస్తున్నామని స్పష్టం చేశారు. క్యాన్సర్ రోగులకు అండగా పేలియేటివ్ కేర్, కీమోథెరపీ క్యాన్సర్ బాధితుల కోసం ఆసుపత్రిలో ప్రత్యేకంగా యూనిట్‌ను ఏర్పాటు చేసి, వారికి కీమోథెరపీతో పాటు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం దాదాపు 58 మంది క్యాన్సర్ రోగులు ఈ సేవల ద్వారా లబ్ధి పొందుతున్నారని ఆయన వివరించారు.

**త్వరలోనే నూతన భవనాలు అందుబాటులోకి**

ఆసుపత్రి ఆధునీకరణలో భాగంగా నూతనంగా నిర్మించిన మాతా శిశు సంరక్షణ బ్లాక్ భవన నిర్మాణం పూర్తయిందని, దానికి సంబంధించిన మిగిలిన ఎక్విప్‌మెంట్, ఇతర పనులను త్వరలోనే పూర్తి చేసి వినియోగంలోకి తెస్తామని ప్రకటించారు. అలాగే దీని పక్కనే నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నూతన ప్రధాన భవన పనులు కూడా చివరి దశకు చేరుకున్నాయని, వీటిని వేగవంతంగా, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని మెడికల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డిపార్ట్‌మెంట్ ఇంజనీర్లను ఆదేశించినట్లు తెలిపారు. ఆసుపత్రికి వచ్చే ఇన్-పేషెంట్లకు వైద్యంతో పాటు నాణ్యమైన భోజనాన్ని అందించాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ శ్రవణ్ కుమార్, ఆర్ఎంఓ లు గీతా వాణి, ప్రశాంతి, డాక్టర్స్ మనీషా, సతీష్, ఉపేందర్ సింగ్, మునిసిపల్ కమీషనర్ హనుమంత్ రెడ్డి,మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అసంపూర్తి రోడ్ల పనులను వెంటనే పూర్తి చేయాలి

**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** నల్ల గొండ పట్టణంలో నెలల తరబడి పెండింగ్లో ఉన్న రోడ్ల నిర్మాణ పను లను వెంటనే పూర్తి చేసి ప్రజలకు మెరుగైన రవాణా సౌక ర్యాలు క ల్పించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పబ్బు వీరస్వామి ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. గురువా రం నల్లగొండలోని స్థానిక సిపిఐ కా ర్యాలయంలో నిర్వహించిన పార్టీ పట్టణ సమితి సమావేశంలో వీర స్వామి మాట్లాడారు పట్టణంలోని పలు కాలనీలు,ప్రధాన రహదారు లు అసంపూర్తిగా ఉన్న రోడ్లు, ము రుగు కాలువల పనుల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నా రని, ముఖ్యంగా వర్షా కాలంలో పరిస్థితి మరింత దయ నీయంగా మారుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. శుభాష్ విగ్రహం నుంచి గొల్ల గూడెం వరకు చేపట్టిన రహదారి విస్తరణ, నిర్మాణ పనులు రెండు సంవత్సరాలుగా కొనసాగుతూనే ఉండటం ప్రజలను తీవ్ర అసౌకర్యానికి గురిచేస్తోం దన్నారు. సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పనులను వేగవంతం చేయాలని కోరారు. ఇళ్ల స్థలాల పంపిణీ, డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పన వంటి సంక్షేమ కార్యక్రమాలను వేగవంతం చేయాలని కోరారు. సిపిఐ నాయకులు ముండ్ల ముత్యాలు అధ్యక్షతన వహించిన సమావేశంలో పట్టణ కార్య దర్శి కర్ర సైదిరెడ్డి సహాయ కార్యదర్శి వి. లెనిన్ నాయకులు, దోటి అక్కలయ్య, మిట్టపల్లి నందం, శివ రాత్రి వీరయ్య, వల్కి వెంకటేష్,ఎ.అంజయ్య,చిత్రం యాదయ్య, కౌంసల్య, జె.విజయ పాల్గొన్నారు.

# ఈ నెల 20 న జాతీయలోక్ అదాలత్

**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** తెలం గాణ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యా యమూర్తి, తెలంగాణ రాష్ట్ర న్యా య సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఈ నెల 20 శనివారం నాడు నల్గొండ జిల్లాలో ఉదయం 10:30 గంటలకు నల్గొండ లోని న్యాయ సేవ సదన్, జిల్లా కోర్ట్ భవన సముదాయం నందు "జాతీయ లోక్ అదాలత్" నిర్వహించబడుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ, ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి శ్రీ పి. పురుషోత్తమ రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ లోక్ అ దాలత్‌లో జిల్లా వ్యాప్తంగా కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల రాజీ పడదగిన కేసులు అలాగే ప్రీ-లిటి గేషన్ కేసులను పరిష్కరించడం జరుగుతుందని ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ తెలిపారు.

# నల్లగొండలో ఏసీబీ మెరుపుదాడి

## రూ. 35 వేలతో 'రె డ్ హ్యాండెడ్'గా పట్టుబడ్డ డిప్యూ టీ ఇన్‌స్పెక్టర్

**ప్రజా దీవెన, నల్లగొండ:** ప్రభుత్వ కార్యాలయాల్లో లంచాల పర్వం ఎంతకీ తగ్గడం లేదు. సామాన్యుల అవసరాన్ని ఆసరాగా చేసుకుని అ డ్డగోలుగా వసూళ్లకు పాల్పడుతు న్న అధికారులు వరుసగా ఏసీబీ వ లలో చిక్కుతున్నారు. తాజాగా, న ల్గొండ ఆర్డీఓ (RDO) కార్యాలయం లోని సర్వే మరియు భూ రికార్డుల విభాగం డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ (DI) జి. పవన్ కుమార్ లంచం తీసు కుంటూ ఏసీబీ అధికారులకు అ డ్డంగా బుక్కయ్యారు. ఫిర్యాదుదా రునికి సంబంధించిన తల్లి మరి యు అత్తగారి భూముల సర్వే నివే దిక (Survey Report) జారీ చే యాల్సి ఉంది. ఈ అధికారిక పని ని పూర్తి చేయడానికి డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ పవన్ కుమార్ ఏకంగా రూ. 35,000 లంచం డిమాండ్ చే శారు. బాధితుడు అంత ఇచ్చుకో లేనని బ్రతిమిలాడినా అధికారి మ నసు కరగలేదు.దీంతో చేసేదేమీ లే క బాధితుడు ముందస్తుగా (అడ్వాన్స్ కింద) రూ. 20,000లను సద రు అధికారికి సమర్పించుకున్నా డు. మిగిలిన రూ. 15,000 ఇస్తేనే రిపోర్ట్ చేతికొస్తుందని చెప్పడంతో, బాధితుడు రహస్యంగా అవినీతి నిరోధక శాఖ (acb) అధికారులను ఆశ్రయించాడు.

**పక్కా ప్లాన్ తో కలెక్టరేట్ సమీపం లో స్కెచ్**

బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ఏసీబీ నల్గొండ రేంజ్ అధికారులు పక్కా వ్యూహం రచించారు. శుక్రవారం నల్గొండ కలెక్టరేట్ సమీపంలో బాధితుడి నుండి మిగిలిన రూ. 15,000 లంచం మొత్తాన్ని ప వన్ కుమార్ తీసుకుంటుండగా మాటు వేసిన ఏసీబీ అధికారులు మెరుపు దాడి చేశారు. కెమికల్ పూసిన నోట్లను పవన్ కుమార్ తీ సుకున్న వెంటనే అధికారులు ఆ యనను పట్టుకున్నారు. ఆయన చేతులకు పరీక్షలు నిర్వహించగా పాజిటివ్ రావడంతో, లంచం సొ మ్ము రూ. 15,000లను స్వాధీనం చేసుకున్నారు. తన విధులను ని జాయితీ లేకుండా, అక్రమంగా ని ర్వహించినందుకు గానూ ఆయన పై కేసు నమోదు చేశారు. ఇదిలా ఉండగా ప్రస్తుతం ఈ కేసు దర్యాప్తులో ఉందని, అరెస్ట్ చేసిన నిందిత అధికారి జి. పవన్ కుమారేను జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం హైదరాబాద్ నాంపల్లిలోని 'రాజు ఉ౯ాజదీ కేసుల మొదటి అద నపు ప్రత్యేక న్యాయమూర్తి' ముం దు హాజరుపరుస్తున్నారు. భద్రతా కారణాల దృష్ట్యా ఫిర్యాదుదారుడి



వివరాలను ఏసీబీ పూర్తిగా గోప్యం గా ఉంచడం జరిగిందని ఏసీబీ అధికారులు వెల్లడించారు.

**లంచం అడిగితే వదలకండి.. ఇలా ఫిర్యాదు చేయండి**

అవినీతి రహిత సమాజం కోసం తె లంగాణ ఏసీబీ ప్రజలకు కీలక పి లుపునిచ్చింది. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం డిమాండ్ చేస్తే వెన కడుగు వేయకుండా కింది మార్గాల ద్వారా సంప్రదించాలని కోరారు.

**టోల్ ఫ్రీ నంబర్: 1064,**

వాట్సాప్ (WhatsApp): 94404 46106, ఫేస్‌బుక్: Telangana ACB, ఎక్స్ (ట్విట్టర్): @Telang anaACB, QR కోడ్: అన్ని ప్రభు త్వ కార్యాలయాలు, ప్రముఖ బ హిరంగ ప్రదేశాలలో అందుబాటు లో ఉ న్న ఏసీబీ౹= కోడ్‌ను స్కాన్ చేసి కూడా ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. కాగా లంచంపై ఫిర్యాదు చేసే బాధితులు లేదా సాక్షుల పే ర్లు, పూర్తి వివరాలు అత్యంత గో ప్యంగా ఉంచబడతాయని స్పష్టం చేశారు.

# గులాబీ దండుకు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ దిశానిర్దేశం



**నకిరేకల్ వేదికగా బిఆర్ఎస్ బిగ్ ప్లాన్**

**ప్రజా దీవెన, నకిరేకల్:** నకిరేకల్ రాజకీయాలు ఒక్కసారిగా హీటె క్కాయి. సువర్ణ గార్డెన్స్ వేదికగా మాజీ ఎమ్మెల్యేచిరుమర్తి లింగ య్య ఆధ్వర్యంలో జరిగిన బిఆర్ఎ స్ నియోజకవర్గ స్థాయి సమీక్షా స మావేశం పార్టీ శ్రేణుల్లో కొత్త జోష్ నింపింది. ఈ హై-వోల్టేజ్ మీటింగ్ కు ముఖ్య అతిథిగా హాజరైన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఐ పీఎస్ అధికారి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ బూత్ స్థాయి కార్యకర్త ల కు డిజిటల్ మెంబర్‌షిప్, ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజ న్ ప్రక్రియపై ఫ్యూచరిస్టిక్ ప్లా న్స్‌తో దిశానిర్దేశం చేశారు. అదే సం దర్భంలో రాసిపెట్టుకోండి.. మళ్లీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమేనటూ నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఫైర్ అయ్యారు. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కాంగ్రెస్ మార్క్ పా లన పై నిప్పులు చెరిగారు.

**రెండున్నరేళ్ల వైఫల్యంపై ఫైర్**

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్లు దాటినా హా మీలు అమలు చేయడంలో జీరో మార్కులు తెచ్చుకుంది. నకిరేకల్ లోనైతే పరిస్థితి మరీ దారుణమని లింగయ్య వ్యాఖ్యానించారు "స్థానిక ఎమ్మెల్యే ఈ రెండున్నరేళ్లలో నకి రేకల్ తెచ్చిన నిధులెన్నో శ్వేతపత్రం విడుదల చేయాలి. దీ౹=ా హ యాంలో కట్టిన 100 పడకల ఆసుపత్రిని ప్రారంభించే చేతకానిత నంలో కాంగ్రెస్ ఉంది. పాత శిలా ఫలకాలపై కొత్త పేర్లు చెక్కుకోవడం తప్ప వీరు చేసింది పూజ్యమని దుయ్యబట్టారు. కొందరు అధికారులు లిమిట్స్ దాటి కాంగ్రెస్ కార్యకర్తల్లా ప్రవర్తిస్తు న్నారని, మా కేడర్‌ను వేధిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవు, ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరిం చారు."భూముల కబ్జాలు, స్మశాన వాటికల ఆక్రమణలపై విచారణ జరిపించే ధైర్యం కాంగ్రెస్ నేతలకు ఉందా అని సవాల్ విసిరారు.

**నేను కేసీఆర్ సైనికుడిని**

నా జీవితంలో ఎన్నో ఒడిదుడు కు లు చూశాను, పోరాటం నాకు కొత్త కాదు. నా చివరి శ్వాస వరకు కేసీ ఆర్ సైనికుడిగానే ఉంటా. పార్టీకి న ష్టం చేసే కోవర్టులను అస్సలు ఉ పే క్షించను. పేద కుటుంబం నుండి వ చ్చిన నన్ను ఆదరించిన నకిరేకల్ జనాల కోసం, నా కార్యకర్తల రక్షణ కోసం ఎంతటి ఒత్తిళ్లనైనా తట్టు కు ని అండగా నిలబడతానశీటూ చిరుమర్తి ఉగ్రరూపం దాల్చారు. అంతకుముందు బి ఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ డిజిటల్ మెంబర్‌షిప్ డ్రైవ్ కు సంబంధించి ప్రతి బూత్ స్థాయిలో డిజిటల్ మెంబర్‌షిప్‌ను వంద శాతం పూర్తి చేయాలని, ఓటరు జాబితా స్పెష ల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై గ్రౌండ్ లె వ ల్‌లో ఫోకస్ పెట్టడశీ, కాంగ్రెస్ వై ఫ ల్యాలను ఎండగడుతూ ప్రజా స మస్యలపై నిరంతర పోరాటాలు చే యడం వంటి కార్యక్రమాల్లో పార్టీ క్యాడర్ నిశితదృష్టి సారించడం ద్వారా క్షేత్ర స్థాయిలో పట్టుసాధించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, నల్లగొండ జడ్పీ మాజీ చై ర్మన్ బండా నరేందర్ రెడ్డి, రాష్ట్ర నేతలు చెరుకు సుధాకర్, గుజ్జా యుగంధర్ రావు, దూదిమెట్ల బాలరాజు సహా ముఖ్య నేతలం దరూ పాల్గొన్నారు.

# ఎంజియూ డిగ్రీ ఫలితాలు విడుదల

## సెమిస్టర్ పెరిగే కొద్దీ పెరిగిన జోరు





**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్ :** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం (MGU) డిగ్రీ విద్యార్థుల సుదీర్ఘ ని రీక్షణకు తెరపడింది. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్ చేతుల మీదుగా డిగ్రీ సెమిస్టర్ ఫలితాలు అధికారి కంగా విడుదలయ్యాయి. ఈ ఫలితాల సరళిని గమనిస్తే ఒక ఆసక్తి కరమైన విషయం స్పష్టమవు తోంది. విద్యార్థులు సీనియర్లు అవుతు న్న కొద్దీ వారి ఉత్తీర్ణత శాతం కూడా విపరీతంగా పెరుగుతూ వచ్చిం ది. మొదటి సెమిస్టర్‌లో కాస్త తడ బడినా ఆరో సెమిస్టర్‌కి వచ్చేసరికి విద్యార్థులు దుమ్మురేపారు. ఏ సెమిస్టర్‌లో ఎంత శాతంతో ఉత్తీర్ణత శాతం సాధించారో చూద్దాం..1వ సెమిస్టర్ 24.96 శాతం, 2వ సెమిస్టర్ లో 32.49, 3వ సెమి స్టర్ 32.66 శాతం 4వ సెమిస్టర్ 43.26, 5వ సెమిస్టర్ 47.28 శా తం కాగా 6వ సెమిస్టర్ లో 53.48 శాతం అత్యధిక ఉత్తీర్ణత శాతం సాధించారు. ఫలితాల పూర్తి వి వ రాలను, మార్కులను తెలుసుకో వడానికి విద్యార్థులు యూనివర్సిటీ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శిం చవచ్చని కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామి నే షన్స్ (COE) డాక్టర్ జి. ఉపేందర్ రెడ్డి తెలిపారు. ఈ ఫలితాల విడుదల కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య కొ ప్పు ల అంజిరెడ్డి, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ డైరెక్టర్ ఆచార్య ఆకు ల రవిలతో పాటు అసిస్టెంట్ కంట్రోలర్లు డాక్టర్ లక్ష్మీప్రభ, డాక్టర్ ప్ర వళిక, డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ కళ్యాణి మరియు డాక్టర్ భిక్షమయ్య పాల్గొన్నారు.

### మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయంటి-సాట్ మధ్య ఒప్పందం

నల్లగొండ: మహాత్మాగాంధీ విశ్వవి ద్యాలయం, బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం మరియు తెలంగాణ స్కి ల్ అండ్ అకాడమిక్ ట్రైనింగ్ టి- సాట్ (T-SAT) ఆధ్వర్యంలో మరి న్ని ఆన్లైన్ తరగతులతో పాటు కొ త్తగా సర్టిఫికెట్ కోర్సుల ప్రారంభాని కి అవగాహన ఒప్పందం కుదిరింది. ఎంజియు ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ T-SAT CEO బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి హాజరైన ఈ కార్యక్రమంలో MG U ,T-SAT మధ్య ఒప్పంద పత్రాలను పరస్పరం పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎంజియు ఉపకు ల పతి ప్రొ. ఖాజాఅల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ ఈ భాగస్వామ్యం ద్వారా మహాత్మాగాంధీ విశ్వవి ద్యాలయం అందిస్తున్న విద్యా అ వకాశాలు మరింత ఉపయోగకరం గా, విస్తృతంగా మారనున్నట్లు ఆ యన తెలిపారు. ప్రత్యేకంగా గ్రామీణ మరియు పరి మిత వనరుల ప్రాంతాల్లో జీవించే యువతకు, వృత్తిలో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి అనుకునే వారికి ఈ ఆన్‌లైన్ కోర్సులు కీలకంగా నిలుస్తాయన్నారు. నాణ్య మైన పాఠ్యాంశాలు, వ్యవహారిక శిక్షణా మాడ్యూల్స్ ద్వారా ఉపాధి అవకాశాలు పెరిగేలా రూపొందించాలని సూచించారు. భవిష్యత్తు లో కోర్సుల పరిధి మరింత పెంచి ఇతర విభాగాలు కూడా అందిం చాలని కోరారు. టి-సాట్ సీఈఓ బోదనపల్లి వేణు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆన్‌లైన్ శిక్షణ ద్వారా నాణ్యమైన విద్యను అందుబాటులోకి తేవడం ప్రధాన లక్ష్యంగా ౦-ూాూ పనిచేస్తుందని పే ర్కొన్నారు. ఆర్థిక పరిమితులు కా రణంగా అవకాశాలనుండి దూర మైన వర్గాలకు ప్రయోజనం కలిగే లా ప్లాట్‌ఫారమ్ రూపకల్పన చేసి న టి-సాట్ , విశ్వవిద్యాలయాలతో అనుసంధానం ద్వారా మరింత వి స్తరించనున్నట్లు ఆయన తెలిపారు. మార్కెట్ అవసరాలకు అనుగు ణంగా ప్రత్యేక సర్టిఫికెట్ ప్రోగ్రాము లు రూపొందించి, ఉపాధి నైపు ణ్యాల పెంపుకు, విద్యార్థుల సామ ర్థ్యాన్ని మెరుగుపరచటానికి టీ- సాట్ ప్రయత్నాలకు విశ్వవిద్యాల యాల అనుసంధానం తోడ్పడు తుందన్నారు. బిజినెస్ మేనేజ్ మెంట్ విభాగం గతంలో టూరిజం మేనేజ్మెంట్ పై డిజిటల్ తరగతుల నిర్వహణ అనుభవాన్ని బట్టి టూ రిజం మేనేజ్‌మెంట్ మరియు లా జిస్టిక్ మేనేజ్‌మెంట్ వంటి ప్రత్యేక సర్టిఫికెట్ కోర్సులు కూడా త్వరలో ప్రవేశపెట్టనున్నారు. బిజినెస్ మేనే జ్‌మెంట్ విభాగం రూపొందించిన శిక్షణా మాడ్యూల్స్‌లో లైవ్ లెక్చ ర్లు, రికార్డ్డ్ పాఠ్యాంశాలు, అసై న్మెంట్లు, వర్క్‌షాప్‌లకు విద్యార్థుల నుండి మంచి స్పందన వచ్చింద న్నారు. భవిష్యత్తులో ఈ భాగస్వామ్యం వ ర్సిటీలోని ఇతర విభాగాల కోర్సుల కు కూడా విస్తరించాలన్నారు. గ తంలో మేనేజ్మెంట్ విభాగం అందిం చిన టూరిజం ఆన్లైన్ తరగతులను మరింత విస్తరిస్తూ, ఈ ఒప్పందం ద్వారా ఎంజియు మరిన్ని ఆన్లైన్ తరగతులకు అదనంగా సర్టిఫికెట్ కోర్సులను సైతం అందించనున్న ట్లు రిజిస్ట్రార్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి తెలిపారు. ఈ కార్య క్ర మంలో ౦-ూాూ ఎగ్జిక్యూటివ్ డైరెక్ట ర్ సాధిక్, జనరల్ మేనేజర్ లింగా రెడ్డి, మహాత్మగాంధీ యూనివర్సిటీ మేనేజ్మెంట్ డీన్ ఆచార్య అలవాల రవి, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ డైరెక్టర్ ఆచార్య ఆకుల రవి, డా. సభినా హరాల్డ్, డా. మిరియాల రమేష్, డా. వెంకట రమణారెడ్డి, డా. లక్ష్మీప్రభ, ఆచార్య శ్రీ లక్ష్మి, డా. శ్వేత, డా. అనురాధ, డా. జక్క సురేష్ రెడ్డి, డా. కట్ట కిరణ్ మై, డా. జ్యోతి , రమేష్ నాయక్ తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఈ నెల 22 వ తేదీ నుంచి మాదక ద్రవ్య వ్యతిరేక వారోత్సవాలు

### నల్లగొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్



**ప్రజా దీవెన, నల్లగొండ:** ఈనెల 22 నుండి 26 వరకు జిల్లాలో పెద్ద ఎత్తున మాదకద్రవ్య వ్యతి రేక వారోత్సవాన్ని నిర్వహిస్తు న్న ట్లు జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ తెలిపారు. శుక్రవారం జిల్లా ఎస్పీ అధ్యక్షతన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మాదకద్రవ్యాల నియంత్రణ జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో ఆయ న మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదక ద్రవ్యాలను నివారించడం లో భాగంగా ప్రజలలో అవగాహన కల్పించేందుకు 26న నషా ముక్త్ భారత్ కింద అవగాహన కార్యక్ర మాలను చేపట్టడం జరుగుతు న్న దని, ఇందులో భాగంగా 22 నుండి 26 వరకు జిల్లాలో అనేక కార్యక్ర మాలను నిర్వహించేందుకు ప్రణా ళిక రూపొందించినట్లు చెప్పారు. 22న విద్యాసంస్థలలో అవగాహన కార్యక్రమాలు ,23 24న విద్యార్థులకు వివిధ రకాల పోటీల నిర్వహణ, 25, 26న గ్రామస్థాయిలో పోలీసు ఇతర శాఖల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే 26న 2కె రన్ ను నిర్వహించనున్నట్లు చెప్పారు. వారం రోజులపాటు నిర్వహించే ఈ మాదక ద్రవ్య వ్యతిరేక వారోత్సవం లో ప్రజాప్రతినిధులు, ప్రజలను భాగస్వామ్యం చేసి విజయవంతం చేయాలన్నారు. జిల్లాలో మత్తుపదార్థాల నివారణలో భాగంగా పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులు మత్తుమందుల బారిన పడకుండా అన్ని పాఠశాల ,కళాశాల కమిటీలు చురుకుగా పనిచేయాలని, ఎక్కడైనా మత్తు పదార్థాలు వినియోగిస్తున్నట్లయితే తమ దృష్టికి తేవాలని కోరారు. అలాగే విద్యాసంస్థలకు వంద మీటర్ల పరిధిలో పాన్ ,గుట్కా తదితర షాపులు లేకుండా లేకుండా వాటి వివరాలు సమర్పించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యల నివారణలో భాగంగా అన్ని పాఠశాలలు, కళాశాలలతోపాటు, సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని చెప్పారు. అలాగే విద్యార్థుల ప్రవర్తనను ఎప్పటికప్పుడు పరిశీలించాలని, ఎవరైనా మాదకద్రవ్యాలకు అలవాటు పడ్డట్టయితే వారిని గుర్తించి తక్షణమే సమాచారం ఇచ్చి డి అడిక్షన్ సెంటర్ కు పంపించాలన్నారు.

పాఠశాలలకు విద్యాసంస్థలకు వంద మీటర్ల పరిధిలో ఎలాంటి పాన్ , గుట్కా షాపులు లేకుండా చూడాలన్నారు. జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో చేపట్టిన మాదకద్రవ్య పునరావాస కేంద్రం పనులను తక్షణమే పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆదేశించారు .మాదకద్రవ్యాలు ఇతర ప్రాంతాల నుండి రవాణా కాకుండా తనిఖీలు కట్టు దిట్టంచేయాలని ఆదేశించారు. అడిషనల్ ఎస్పీ రమేష్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, డిఆర్ఓ దశరథ్, తదితరులు సమావేశాని కి హాజరయ్యారు.

# కళ్యాణమండపం ప్రారంభోత్సవ కరపత్రం



**ప్రజా దీవెన, కోదాడ :** కోదాడ సమీపంలోని దుర్గాపురం బైపాస్ రోడ్డు వై జంక్షన్ వద్ద కాకతీయ సేవాసమితి ఆధ్వర్యంలో నిర్మించిన కళ్యాణ మండపం ప్రారంభోత్సవ కరపత్రం శుక్రవారం ఆవిష్కరించారు ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ జూన్ 25వ తారీకు భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవర.పు వెంకయ్య నాయుడు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభిస్తారని తెలిపారు. కోదాడ ప్రాంత ప్రజల సౌకర్యార్థం తక్కువ ఖర్చుతో వివాహ శుభకార్యాలు జరుపుకునేందుకు ఎంతోమంది దాతల సహకారం 14 కోట్లతో 3 అంతస్తులతో నిర్మించామని నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న కమ్మ సోదరీ, సోదరీమణులు కుటుంబ సమేతంగా హాజరై ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో రావిళ్ళ సీతారామయ్య, ముత్తవరపు పాండురంగారావు,సేవాసమితి అధ్యక్ష, కార్యదర్శులు,పెదనటి వెంకటేశ్వరరావు,వేమూరి సురేష్,పోటు రంగారావు,మూర్తి మాధవరావు,కనగాల నాగేశ్వర రావు,కొత్త బ్రహ్మయ్య,జస్తి సుబ్బారావు,గంటా సత్యనారాయణ, మల్లెల సుబ్బారావు, కాకర్ల వెంకటేశ్వరరావు, నల్లూరి సుబ్బారావు, కొత్త రాంబాబు, మందారపు అనంతరామయ్య, నాదెళ్ల బాలకృష్ణ, వీరేపల్లి నాగేంద్రప్రసాద్, కొల్లు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# విబిజి రాంజీ చట్టం రద్దు చెయ్యాలి



**ప్రజా దీవెన, నేరేడుచర్ల:** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం లోని వివిధ గ్రామాలలో ఉపాధి కూలీలు పనిచేస్తున్న ప్రదేశాన్ని పరిశీలించిన పిమ్మట గ్రామీణ ఉపాధి హామీ లో పనిచేస్తున్న కూలీలు పని ప్రదేశంలో రెండుపూటల ఫోటో తీసే విధానాన్ని వెంటనే రద్దుచేసి పాత పద్ధతిలో ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలనితెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (దీ ఖ వీ ఖ )జాతీయ కమిటీ పిలుపులో భాగంగా వివిధ గ్రామాలలో పని ప్రదేశాలను పరిశీలించిఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలని అధికారులకు విజ్ఞప్తి చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘాలు దేశవ్యాప్తంగా చేసిన అనేక పోరాటాల ఫలితంగా వచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మూలంగా కోట్లాదిమంది వ్యవసాయ కార్మికులకు , చిన్న, మధ్య తరగతి రైతాంగానికి చేతినిండా పని కల్పించబడిందన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాలకు పని కోసం పేదల వలసలు తగ్గాయన్నారు. గ్రామీణ వ్యవసాయ కార్మికులు వ్యవసాయ పనులలో కనీస వేతనాలను పెంచుకోవడం జరిగిందన్నారు . ఆడ,మగ తేడా లేకుండా సమాన వేతనాలు దేశంలో మొదటిసారి అమలు జరిగాయని అన్నారు. కోట్లాది రూపాయలను కేంద్ర ప్రభుత్వం వేతనాల రూపంలో పేదలకు ఇవ్వడం వలన ప్రజల కొనుగోలు శక్తి పెరిగిందని పేదరికం, అప్పుల ఊబి నుండి కోట్లాది నిరుపేద కుటుంబాలు బయటపడ్డాయని గుర్తు చేశారు. 2008లో ప్రపంచంలో ఆర్థికమాంద్యం వచ్చినప్పుడు భారతదేశాన్ని గట్టెక్కించినది గ్రామీణ ఉపాధి హామీ చట్టం అని నొక్కి చెప్పారు.

పట్టణ ప్రాంతాల పేదలకు ఉపాధి పని పెట్టాలని డిమాండ్ చేశారు. 100 రోజుల పని దినాలను 200 రోజులకు పెంచాలని కోరారు. రోజు కూలి రూ. 700 ఇవ్వాలని దేశవ్యాప్తంగా ఆందోళన, పోరాటాలు ఉధృతం అవుతున్న తరుణంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసిందన్నారు. దీని స్థానంలో విబిజి రామ్ జి చట్టాన్ని తెచ్చిందని,గతంలో 90% నిధులు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం 60 శాతం మాత్రమే ఇస్తాము 40 శాతం రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని నిర్ణయం చేసిందన్నారు . పని దినాలను 125 రోజులకు పెంచినట్లే పెంచి వ్యవసాయ సీజన్ లో 60 రోజుల పనిని బంద్ చేస్తామని పేర్కొంది అన్నారు. కనీస వేతనం రోజు కూలి రూ 178 గా పేర్కొన్నదని,ఇది రాజ్యాంగబద్ధ పని హక్కును హరించడమే అని అన్నారు. పని కల్పించే బాధ్యత నుండి కేంద్ర ప్రభుత్వం తప్పుకో చూస్తున్నదని ఆరోపించారు.

రోజు కూలి రూ. 307 ఇవ్వాలి కాని రూ. 150 మించి పడటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు . వీటిని కూడా అనేక గ్రామాలలో గత సంవత్సరం చేసిన పనికి ఇప్పటివరకు వేతనాలు ఇవ్వలేదన్నారు. ఇప్పుడు చేస్తున్న పనికి నాలుగు వారాలుగా వేతనాలు ఇవ్వలేదని చెప్పారు. వారం వారం కూలీల వేతనాలు ఇవ్వాలి అనే చట్టం డైరెక్షన్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం లేదని విమర్శించారు. ఎండలు తీవ్రంగా పెరుగుతున్నాయి కానీ పని ప్రదేశంలో త్రాగడానికి నీరు, నీడకు టెంటు, ఓ ఆర్ ఎస్, మెడికల్ కిట్, పనిముట్లు వంటికనీస సౌకర్యాలు కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎండ తీవ్రంగా ఉండటంతో అనేకమంది కూలీలు వడదెబ్బకు గురై మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

బిజెపి ప్రభుత్వం పేదలపై కక్షగట్టి పనిని తీసివేయాలని చూస్తున్నదని అందులో భాగమే అని ప్రదేశంలో ఉదయం సాయంత్రం ఫోటోలు ఆన్ లైన్ లో అప్లోడ్ చేయడానికి నేషనల్ మొబైల్ మోనటరింగ్ సిస్టం తెచ్చిందని అన్నారు. అడవులు గుట్టలలో పని దగ్గర ఫోన్ సిగ్నల్స్ సరిగా లేక ఫోటోలు అప్లోడ్ కాకపోవడం ఫలితంగా పని చేసిన కూలీలు పనికిరాని వారుగా రికార్డులలో నమోదు అవుతున్నది. మరొకవైపు డ్రోన్ యంత్రం ద్వారా ఫోటోలు తీస్తున్న వాటిని లెక్కలోకి తీసుకోవడం లేదన్నారు. కొత్తగా ఐరిస్ ఫోటోలు తీస్తామంటున్నారని,మేట్ల వ్యవస్థను రద్దు చేశారని అన్నారు. పని దినాలు తక్కువ పేరుతో అసిస్టెంట్లను తీసి వేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆధార్ కార్డు , జాబ్ కార్డు , బ్యాంకు ఎకౌంటు నంబర్ల లింకు పేరుతో లక్షలాదిమంది జాబ్ కార్డు లను తొలగించారని అన్నారు. నిధులలో భారీ కోత విధించారని అన్నారు. ఆన్లైన్ పేమెంట్ పేరుతో వేతనాలను పెండింగ్ లోపెడుతున్నారని,తక్షణమే ఈ విధానాలను రద్దు చేయాలని,అడిగినవారికి జాబ్ కార్డు ఇవ్వాలని కోరారు. కూలీల పొట్ట కొట్టే విబిజీ రాం జీ చట్టం రద్దు చేయాలని అన్నారు. పాత మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని అన్నారు. పట్టణ పేదలకు ఉపాధి పని కల్పిస్తాం పని దినాలను 150 రోజులకు పెంచుతాం , రోజు కూలి రూ 400 ఇస్తాం అన్న కాంగ్రెస్ ప్రభుత్వం హామీ లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పాదరబోయిన వెంకటమ్మ సావిత్రమ్మ చిత్రం సోమిరెడ్డి నాగమణి రంగారెడ్డి జయమ్మ పాల్గొన్నారు

# తన భూమిలో వేసుకున్న కంచెను తొలగించారు :రిటైర్డ్ ఎస్పి మూర్తి



**ప్రజా దీవెన కోదాడ:** మండలం పరిధిలోని గుడిబండ గ్రామంలో తన భార్యకు పసుపు కుంకుమల కింద 452 సర్వే నెంబర్లలో నాలుగు ఎకరాలు భూమి తన అత్తమామలు ఇచ్చారని ఆంధ్రప్రదే శ్ లోతెనాలి కు చెందిన రిటైర్డ్ ఎస్పి వి ఎస్ ఆర్ మూర్తి తెలిపారు శుక్రవారం గుడిబండలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రిటైర్డ్ ఎస్పి మూర్తి మాట్లాడుతూ 1990లో తన అత్తమామలు గుడిబండ లోని 452 సర్వే నెంబర్లు నాలుగు ఎకరాల భూమి పసుపు కుంకుమ కింద ఇవ్వటం జరిగిందని తెలిపారు అది కాస్త ఇప్పుడు ఎకరం కోటిన్నర పలుకుతుందని. భూమికి ధరలు పెరగడంతో అదే గ్రామానికి చెందిన కొంత మంది వ్యక్తులు తన భూమిలో నుంచి వెంచర్ దారి కోసం ఒక మట్టి రోడ్డు వేశారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై కోదాడ ఎమ్మెల్యేకి మరియు ప్రభుత్వ అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేదని వాపోయారు. నూతనంగా ఏర్పాటు చేసిన వెంచర్ దారి కోసం, తన స్థలాన్ని కబ్జా చేయాలని చూస్తున్నారని, తనకు న్యాయం చేయాలంటూ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న కానీ తనకు న్యాయం చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు తన భూమిని సర్వే చేయాలని రెవిన్యూ అధికారులకు తెలియజేస్తే... కోదాడ ఎమ్మార్వో మాత్రం ప్రభుత్వ భూమిని కొలిచేందుకు తనకు ఒక్కరికే మాత్రమే నోటీస్ ఇచ్చి సర్వే చేశారని చుట్టుపక్కల ఉన్నవారికి ఎందుకు నోటీసులు ఇవ్వలేదని తెలిపారు తన భూమిని తనకు ఇప్పించాలని రెవెన్యూ అధికారులను కోరారు లేనిపక్షంలో న్యాయపోరాటం చేస్తున్నాను అని తెలిపారు.

# కెనడా 6-0తో ఖతార్‌పై విజయం

ఫిఫా ప్రపంచకప్ 2026 టోర్నీలో కెనడా దుమ్ముదులిపింది. గ్రూప్-బిలో భాగంగా సొంత గడ్డపై జరిగిన వన్-సైడెడ్ మ్యాచ్‌లో కెనడా జట్టు 6-0 గోల్స్ తేడాతో ఖతార్‌ను చిత్తు చేసింది. ఫిఫా ప్రపంచకప్ సుదీర్ఘ చరిత్రలోనే కెనడా జట్టుకు ఇదే మొట్టమొదటి విజయం కావడం విశేషం. ప్రపంచకప్ మ్యాచ్‌లో ఒక ఆతిథ్య దేశం ఆరు గోల్స్ చేయడం 1978 తర్వాత ఇదే తొలిసారి. ఆ ఏడాది అర్జెంటీనా జట్టు పెరూపై 6-0తో గెలవగా, ఇన్నేళ్ల తర్వాత కెనడా ఆ రికార్డును సమం చేసింది.కెనడా స్టార్ స్ట్రైకర్ జొనాథన్ డేవిడ్ ఈ మ్యాచ్‌లో అదరగొట్టాడు. కెనడా తరఫున ప్రపంచకప్‌లో మొదటి హ్యాట్రిక్ సాధించిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. యూరప్, దక్షిణ అమెరికాయేతర దేశాల తరఫున ప్రపంచకప్‌లో హ్యాట్రిక్ సాధించిన రెండో ఆటగాడిగా డేవిడ్ నిలిచాడు ఇంతకుముందు 1930లో అమెరికాకు చెందిన బెర్ట్ పటేనాడ్ ఈ ఘనత సాధించారు. మ్యాచ్ ఆరంభం నుంచే కెనడా పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. 16వ నిమిషంలోనే కైల్ లారిన్ గోల్ ఖాతా తెరిచి కెనడాకు 1-0 ఆధిక్యాన్ని అందించాడు. ఆ తర్వాత జొనాథన్ డేవిడ్ తన విశ్వరూపాన్ని ప్రదర్శించాడు. కెనడా ఆటగాళ్ల దూకుడుకు తోడు ఖతార్ ఆటగాళ్ల క్రమశిక్షణా రాహిత్యం ఆ జట్టును మరింత దెబ్బతీసింది. మ్యాచ్ ముగిసే సమయానికి ఖతార్ జట్టు కేవలం 9 మంది ఆటగాళ్లతోనే ఆడాల్సి వచ్చింది. మొదటి సగ భాగంలోనే హోమామ్ అల్ అమీన్ రెడ్ కార్డ్ చూసి వెళ్లగా, రెండో సగభాగంలో మరో ఆటగాడు మైదానం వీడాల్సి వచ్చింది. మ్యాచ్ ఎంతో ఉత్కంఠభరితంగా సాగుతున్న సమయంలో కెనడా మిడ్‌ఫీల్డర్ ఇస్మాయిల్ కోనే తీవ్ర గాయానికి గురయ్యాడు. ఖతార్ మిడ్‌ఫీల్డర్ అసిమ్ మడిబో వెనుక నుంచి అత్యంత ప్రమాదకరమైన రీతిలో కోనేను ట్యాకిల్ చేయడంతో ఆయన మైదానంలోనే తీవ్ర నొప్పితో కుప్పకూలిపోయాడు. చివరకు కోనేను స్ట్రెచర్‌పై మైదానం వెలుపలికి తీసుకెళ్లాల్సి వచ్చింది. కోనే గాయంతో వెనుదిరిగిన తర్వాత 57వ నిమిషంలో సబ్‌స్టిట్యూట్‌గా మైదానంలోకి వచ్చిన నాథన్ సాలిబా 64వ నిమిషంలో గోల్ కొట్టాడు. ఫిఫా ప్రపంచకప్ 2026 టోర్నీలో స్విట్జర్లాండ్ జట్టు బోస్నియాపై విజయం సాధించింది. గ్రూప్-బిలో భాగంగా బోస్నియా అండ్ హెర్జెగోవినాతో జరిగిన ఉత్కంఠభరిత పోరులో స్విట్జర్లాండ్ 4-1 గోల్స్ తేడాతో ఘన




విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో నమోదైన మొత్తం 5 గోల్స్ కూడా ఆట 74వ నిమిషం తర్వాతే రావడం విశేషం. ప్రపంచకప్ చరిత్రలోనే ఇంత సుదీర్ఘ సమయం తర్వాత ఇన్ని గోల్స్ నమోదైన మ్యాచ్ మరొకటి లేదని క్రీడా నిపుణులు చెబుతున్నారు. మ్యాచ్ ఆఖరి దశ వరకు ఇరు జట్లు హోరాహోరీగా తలపడినప్పటికీ, చివరి నిమిషాల్లో స్విస్ జట్టు ఆటను పూర్తిగా తమ వైపు తిప్పుకుంది. స్విట్జర్లాండ్ కోచ్ మురత్ యాకిన్ చేసిన వ్యూహాత్మక మార్పులు, ముఖ్యంగా సబ్‌స్టిట్యూట్ ఆటగాళ్లు జోహాన్ మంజంబి, రూబెన్ వర్గాస్ మైదానంలోకి రావడం మ్యాచ్ స్వరూపాన్నే మార్చేసింది. మ్యాచ్ ప్రారంభంలో బోస్నియా డిఫెన్స్‌ను ఛేదించడానికి స్విట్జర్లాండ్ తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. మొదటి సగభాగంలో స్విస్ ఆటగాళ్లు డాన్ న్డోయ్, రెమో ఫ్రూలర్ గోల్ చేయడానికి ప్రయత్నించినప్పటికీ లక్ష్యాన్ని చేరలేకపోయారు. రెండో సగభాగం ప్రారంభంలో బోస్నియా గోల్ కీపర్ వాసిల్జ్ అద్భుతమైన సేవ్స్‌తో స్విట్జర్లాండ్‌ను అడ్డుకున్నాడు. 57వ నిమిషంలో సబ్‌స్టిట్యూట్‌గా మైదానంలోకి వచ్చిన స్విస్ ఆటగాడు జోహాన్ మంజంబి మ్యాచ్‌కు టర్నింగ్ పాయింట్‌గా నిలిచాడు. రూబెన్ వర్గాస్ ఇచ్చిన క్రాస్‌ను బోస్నియా డిఫెండర్లు అడ్డుకునే ప్రయత్నంలో బంతి రిబౌండ్ అవ్వగా, మంజంబి దానిని అద్భుతమైన వాలీ షాట్‌తో గోల్‌గా మలిచి డెడ్‌లాక్‌ను బ్రేక్ చేశాడు.

ఆ తర్వాత కొద్దిసేపటికే మంజంబి ఇచ్చిన కీలక పాస్ అందుకున్న ఎంబోలోను బోస్నియా డిఫెండర్ తారిక్ ముహారెమోవిచ్ కింద పడేసాడు. దీనితో రెఫరీ ఆయనకు నేరుగా 'రెడ్ కార్డ్' ఇచ్చి మైదానం నుంచి పంపించివేశాడు. దీంతో బోస్నియా 10 మంది ఆటగాళ్లకే పరిమితమైంది. దీనిని అనుకూలంగా మార్చుకున్న రూబెన్ వర్గాస్ స్విట్జర్లాండ్ ఆధిక్యాన్ని 2-0కు పెంచగా, 90వ నిమిషంలో మంజంబి తన వ్యక్తిగత రెండో గోల్ చేసి జట్టును 3-0తో తిరుగులేని స్థితికి చేర్చాడు. ఈ గోల్‌తో ప్రపంచకప్ చరిత్రలో అతి పిన్న వయసులో ఒకే మ్యాచ్‌లో రెండు గోల్స్ చేసిన ఆటగాళ్ల జాబితాలో మంజంబి చేరాడు.

# కెనడా- ఖతార్ మ్యాచ్‌లో తీవ్ర ఉద్రిక్తత!

## మ్యాచ్‌లో ఆటగాళ్ల మధ్య ఘర్షణ

ఫిఫా వరల్డ్‌కప్ 2026లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఖతార్‌తో జరిగిన మ్యాచ్‌లో కెనడా జట్టు విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో కెనడా 6-0 తేడాతో ఖతార్‌ను చిత్తు చేసింది. అయితే మ్యాచ్ అనంతరం మైదానంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇరుజట్ల ఆటగాళ్లు గ్రౌండ్‌లోనే గొడవకు దిగడంతో అక్కడి ప్రాంతం ఒక్కసారిగా హీటెక్కింది. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ ప్రపంచకప్‌లో వాంకోవర్ బీసీ ప్లేస్ స్టేడియం వేదికగా తాజాగా కెనడా- ఖతార్ జట్లు తలపడ్డాయి. అయితే మ్యాచ్ ముగిసిన వెంటనే ఇరు జట్ల ఆటగాళ్లు మైదానంలోనే ఘర్షణకు దిగారు. మ్యాచ్ అనంతరం కెనడా హెడ్ కోచ్ జెస్సీ మార్ష్- ఖతార్ మేనేజర్ జూలెన్ లోపెటెగీతో కరచాలనం చేస్తుండగా వాళ్లిద్దరి మధ్య గొడవ మొదలైంది. జూలెన్?తో కెనడా కోచ్ దురుసుగా ప్రవర్తించినట్లు కనిపించింది. ఇది ఖతార్ ఆటగాళ్లకు ఆగ్రహం తెప్పించింది. ఆ తర్వాత ఇరుజట్ల ప్లేయర్లు, సిబ్బంది మైదానంలోనే ఒకరినొకరితో కలపడ్డారు. పరస్పరం నెట్టేసుకున్నారు. వెంటనే భద్రతా సిబ్బంది మైదానంలోకి చేరుకుని ఇరు జట్ల ఆటగాళ్లను విడగొట్టారు. దీంతో అభిమానులు ఆందోళనకు గురయ్యారు. అయితే మ్యాచ్ సమయంలోనే ఈ వివాదం మొదలైంది. ఖతార్ ఆటగాడు అసిమ్ మడిబో, కెనడా మిడ్‌ఫీల్డర్ ఇస్మాయిల్ కోన్‌ను ఆట మధ్యలో గాయపర్చాడు. దీంతో కెనడా జట్టు తీవ్ర ఆగ్రహానికి గురైంది. సెకండ్ హాఫ్ ప్రారంభమైన కొద్ది సేపటికే, అసిమ్ మడిబో చేసిన ప్రమాదకరమైన టాకిల్ వల్ల ఇస్మాయిల్ కోన్ తీవ్రంగా గాయపడ్డాడు. అతడు నొప్పితో విలవిల్లాడాడు. దీంతో అతడిని స్ట్రెచర్‌పై మైదానం నుంచి బయటకు తీసుకెళ్లారు. ఇస్మాయిల్ కోన్‌కు గాయపర్చడం కెనడా తోటి ఆటగాళ్లను కలచివేసింది. ఈ ఆగ్రహమే ఘర్షణకు దారితీసింది. ఇక దీనికి కారణమైన అసిమ్ మడిబోకు రిఫరీ రెడ్ కార్డ్ చూపించి మైదానం నుంచి బయటకు పంపించేశాడు. అసిమ్ మడిబోకు రెడ్ కార్డ్ రావడంతో ఖతార్ 10 మంది ఆటగాళ్లతోనే ఆడాల్సి వచ్చింది. దీనిని పూర్తిగా సద్వినియోగం చేసుకున్న కెనడా విజృంభించింది. ఇస్మాయిల్ కోన్ గాయపడడంతో కెనడా జట్టులోకి జాకబ్ షాఫెల్‌బర్గ్ వచ్చాడు. అతడు గోల్ చేసిన అనంతరం ఇస్మాయిల్ జెర్సీని గాలిలో ఊపుతూ సంబరాలు చేసుకున్నాడు. అలాగే కెనడా తరఫున జొనాథన్ డేవిడ్ అద్భుతంగా రాణించాడు. మూడు గోల్స్‌తో హ్యాట్రిక్ సాధించాడు. ఇక ఫీఫా ప్రపంచ కప్ చరిత్రలో కెనడాకు ఇదే తొలి విజయం కావడం విశేషం. ఈ విజయంతో కెనడా ప్రస్తుతం నాలుగు పాయింట్లతో ఉంది. గ్రూప్ బీ లో టాప్? ప్లేస్?కు దూసుకెళ్లింది.

# సౌత్‌కొరియాపై మెక్సికో గ్రాండ్ విక్టరీ

2026 ఫిఫా ప్రపంచకప్‌లో మెక్సికో వరుసగా రెండో విజయం నమోదు చేసింది. గ్రూప్ ఏ లో భాగంగా తాజాగా గ్వాడలజారాలో స్టేడియంలో దక్షిణ కొరియాతో జరిగిన మ్యాచ్?లో మెక్సికో 1-0 తేడాతో నెగ్గింది. 50వ నిమిషంలో గోల్ సాధించిన రోమో మెక్సికో జట్టులో హీరోగా నిలిచాడు. తాజా విజయంతో ఈ ఫిఫా వరల్డ్?కప్?లో రౌండ్ ఆఫ్ 32కు అర్హత సాధించిన తొలి జట్టుగా మెక్సికో నిలిచింది. ఈ వరల్డ్?కప్?లో అత్యుత్తమ జట్లైన మెక్సికో- దక్షిణ కొరియా మ్యాచ్? అనుకున్నట్లే హోరాహోరీగా సాగింది. రెండు పటిష్ఠమైన జట్ల మధ్య పోరు అభిమానులకు కిక్ ఇచ్చింది. తొలి అర్ధభాగం హోరాహోరీగా సాగింది. బంతిని మెక్సికోనే ఎక్కువగా నియంత్రించింది. ప్రత్యర్థిపై దాడి చేయడానికి ప్రయత్నించింది. మరోవైపు, దక్షిణ కొరియా వ్యూహాత్మకంగా ఆడింది. ఎక్కువగా ప్రత్యర్థిపై ఎదురుదాడికి దిగింది. దీంతో తొలి భాగంలో ఏ జట్టు కూడా గోల్ కొట్టలేకపోయింది. ఇక రెండో అర్ధభాగం ప్రారంభమైన ఐదు నిమిషాలకే తొలి గోల్ నమోదైంది. నాలుగో నిమిషంలో మెక్సికో ప్లేయర్ జీసస్ గల్లార్డో కొట్టిన ఒక లో షాట్ సైడ్ నెట్స్?లోకి వెళ్లడంతో మెక్సికోకు గేమ్?పై పట్టు దొరికింది. ఆ తర్వాత నిమిషంలోనే, దక్షిణ కొరియా ఆటగాళ్లు కిమ్ సియోంగ్ గ్యూ-లీ గిహ్యుక్ మధ్య గందరగోళం ఏర్పడింది. ఇదే ఛాన్స్? తీసుకున్న రోమో అదిరే షాట్?తో బంతిని నెట్స్?లోకి పంపించాడు. అంతే మ్యాచ్?లో సహ ఆతిథ్య దేశం మెక్సికో తొలి గోల్? సాధించింది. దీంతో స్టేడియం ఒక్కసారిగా ఊగిపోయింది. దీంతో మెక్సికో లీడ్?లోకి దూసుకెళ్లింది. ఆ తర్వాతా మ్యాచ్ రసవత్తరంగానే సాగింది. మెక్సికోకు రెండో గోల్ దక్కకుండా దక్షిణ కొరియా అడ్డుకుంది. 75వ నిమిషంలో మెక్సికో ప్లేయర్ రౌల్ జిమెనెజ్ కొట్టిన షాట్‌ను కిమ్ అద్భుతంగా అడ్డుకున్నాడు. దీనికి మెక్సికో కూడా అదే రేంజ్?లో బదులిచ్చింది. మ్యాచ్? మరో మూడు నిమిషాల్లో ముగుస్తుందనగా, చో గుసుంగ్



- యాంగ్ హ్యున్‌జున్‌లు నమ్మశక్యం కాని రీతిలో బంతిని రెండుసార్లు గోల్ వైపునకు పంపించారు. దీనిని సమర్థంగా అడ్డుకున్న మెక్సికో విజయం ఖరారు చేసుకుంది. 'ఈ మ్యాచ్? హోరాహోరీసా సాగింది. మా ప్రత్యర్థి ఎంత బలమైందో మాకు ముందే తెలుసు. ఆ జట్టు మమ్మల్ని ఒత్తిడిలోకి నెట్టింది. మాకు అస్సలు ఛాన్స్?లు ఇవ్వలేదు. చివరికి, ఏదో ఒక చిన్న పొరపాటే ఫలితాన్ని నిర్ణయిస్తుందని అనిపించింది. అది గొప్ప మ్యాచ్ ఏమీ కాదు, పైగా ప్రత్యర్థి జట్టు మాకు పెద్దగా ఏమీ చేయనివ్వలేదు' అని మెక్సికో కోచ్ జేవియర్ అగ్యురే మ్యాచ్ అనంతరం అన్నారు. ఒకవేళ ఈ మ్యాచ్?లో దక్షిణ కొరియా నెగ్గి ఉంటే రౌండ్ 32కు అర్హత సాధించిన తొలి టీమ్?గా నిలిచేది. ఎందుకంటే గ్రూప్ ఏలో మెక్సికో, దక్షిణ కొరియా జట్లు తమతమ తొలి మ్యాచ్?ల్లో విజయం సాధించాయి. అయితే తొలి మ్యాచ్?లోని ఫామ్?ను మెక్సికో కొనసాగిస్తూ గెలుపు నమోదు చేయగా, మొదటి గేమ్?లోని మ్యాజిక్?ను దక్షిణ కొరియా రిపీట్ చేయలేకపోయింది. ప్రస్తుతం గ్రూప్ ఏ లో ఆరు పాయింట్లతో మెక్సికో టాప్?లో ఉండగా, దక్షిణ కొరియా మూడు పాయింట్లతో రెండో స్థానంలో కొనసాగుతోంది. ఇక ఒక్కో పాయింట్?తో చెకియా, సౌతాఫ్రికా వరుసగా మూడు, నాలుగు ప్లేస్?ల్లో కొనసాగుతున్నాయి.




# టీమ్ ఇండియాకు ధోని లాంటి మెంటార్ కావాలి!

భారత క్రికెట్ జట్టు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ లక్ష్యంగా మాజీ పేసర్ ఎస్. శ్రీశాంత్ చేసిన కొన్ని ఘాటు వ్యాఖ్యలు ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. ప్రస్తుతం ఉన్న టీమ్ ఇండియా సెటప్‌కు గౌతమ్ గంభీర్ కంటే ఎంఎస్ ధోని లాంటి వ్యక్తి అవసరమని శ్రీశాంత్ అభిప్రాయపడ్డాడు. టీమ్ ఇండియాకు ప్రస్తుతం ఆటగాళ్లు మనస్ఫూర్తిగా గౌరవించే ఒక మార్గదర్శకుడు కావాలని, అంతేగానీ "ఆటగాళ్ల వెనుక మాట్లాడేవాడు" లేదా టీవీల్లో ప్రశంసల కోసం ప్రాకులాడే వ్యక్తి కాదని గంభీర్‌ను ఉద్దేశించి పరోక్షంగా విమర్శలు గుప్పించాడు. కాగా, ఈ పూర్తి ఇంటర్వ్యూ ఇంకా విడుదల కావాల్సి ఉంది. ఇటీవల న్యూజిలాండ్, సౌతాఫ్రికా వంటి జట్లతో స్వదేశంలో జరిగిన టెస్ట్ మ్యాచ్‌ల్లో భారత్ ఎందుకు ఇబ్బంది పడిందనే ప్రశ్న శ్రీశాంత్‌కు ఎదురవగా.. ఆ ప్రశ్నను మధ్యలోనే అడ్డుకుంటూ.. "అప్పుడు కోచ్ ఎవరు?" అని ఎదురుప్రశ్న వేశాడు. ఆటగాళ్ల ఎంపికకు సంబంధించిన సమస్యలపై స్పందిస్తూ.. దీనికంతటికీ గంభీరే కారణమన్నట్లుగా మాట్లాడాడు. "ముందు కోచ్‌ను మార్చండి. భారత్‌కు ఇప్పుడు కావాల్సింది కోచ్ కాదు, ఒక మంచి మెంటార్" అని శ్రీశాంత్ స్పష్టం చేశాడు. ఒక షో సజావుగా సాగడానికి డైరెక్టర్ ఎంత ముఖ్యమో, జట్టుకు కోచ్ కూడా అంతే ముఖ్యమని చెబుతూనే.. తనకు సాధారణంగా కోచ్‌లపై ఎలాంటి వ్యతిరేకత లేదని, కానీ అంతర్జాతీయ జట్లకు సాంప్రదాయ కోచ్‌ల కంటే మెంటార్ల అవసరమే ఎక్కువగా ఉంటుందని అభిప్రాయపడ్డాడు. గంభీర్ అనుసరిస్తున్న కోచింగ్ విధానం ఆటగాళ్లపై తీవ్రమైన ఒత్తిడిని పెంచుతోందని శ్రీశాంత్ ఆందోళన వ్యక్తం చేశాడు. ఫెయిల్ అయితే జట్టు నుంచి తీసేస్తామనే భయాన్ని కల్పించి, ఆటగాళ్లను ఒక కఠినమైన వ్యవస్థలోకి నెట్టే కోచ్ జట్టుకు అవసరం లేదని అన్నాడు.దీనికి ఉదాహరణగా ఎంఎస్ ధోనిని ప్రస్తావిస్తూ.. ధోని ఎప్పుడూ అలా వ్యవహరించలేదని చెప్పాడు. "జనాలు ఏమైనా చెప్పుకోవచ్చు.. కానీ ధోని ఆలోచనా విధానం, అతను ఆటగాళ్లలో నింపిన ఆత్మవిశ్వాసమే జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించాయి" అని శ్రీశాంత్ గుర్తుచేశాడు. భారత్ టీ20 ప్రపంచకప్ గెలవడంలో గంభీర్‌కు మితిమీరిన క్రెడిట్ ఇవ్వడం సరికాదని శ్రీశాంత్ వాదించాడు. "మైదానంలో చెమటోడ్చి ఆడేది ఆటగాళ్లు, కాబట్టి ఆ గుర్తింపు, క్రెడిట్ వారికే దక్కాలి" అని అన్నాడు. ప్రపంచకప్ విజయాన్ని ప్రస్తావిస్తూ.. ఆటగాళ్ల ప్రదర్శనే అక్కడ అత్యంత కీలకమని చెప్పాడు. "ఒకవేళ సంజూ శాంసన్ రాణించకపోయినా, సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీ సరిగ్గా చేయకపోయినా, లేదా సమయానికి బౌలింగ్ మార్పులు జరగకపోయినా మనం గెలిచేవాళ్లమా? మైదానంలోకి వచ్చి కోచ్ ఏమైనా నిర్ణయాలు తీసుకున్నాడా?" అంటూ శ్రీశాంత్ ఘాటుగా ప్రశ్నించాడు.2013 స్పాట్ ఫిక్సింగ్‌లో శ్రీశాంత్‌ను పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఆ సమయంలో ధోని వల్లే శ్రీశాంత్ కెరీర్ నాశనం అయ్యిందంటూ కామెంట్స్ కూడా వినిపించాయి. అయితే ఇప్పుడు శ్రీశాంత్ ధోనిపై ప్రశంసలు కురిపించడం కాస్త విచిత్రంగానే ఉంది.

# డూప్లెసిస్ 46 బంతుల్లోనే సెంచరీ

మేజర్ లీగ్ 2026లో ఫాఫ్ డుప్లెసిస్ తొలి మ్యాచ్‌లోనే విధ్వంసం సృష్టించాడు. సియాటెల్ ఆర్కాస్‌తో జరిగిన మ్యాచ్‌లో టెక్సాస్ తరఫున ఆడిన డూప్లెసిస్ 46 బంతుల్లోనే సెంచరీ చేశాడు. 41 ఏళ్లలో 46 బంతుల్లో సెంచరీ చేసిన ఫాఫ్‌పై ప్రశంసల వర్షం కురుస్తోంది. ఈ మేజర్ లీగ్‌లో ఫాఫ్ 4 సెంచరీలతో అత్యధిక సెంచరీలు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. ఇదే మ్యాచ్‌లో సియాటెల్ ఓపెనర్ టిమ్ సైఫర్ట్ కూడా సెంచరీ చేయడం విశేషం. ఈ మ్యాచ్‌లో టెక్సాస్ ఘన విజయం సాధించింది.ఫాఫ్ డుప్లెసిస్ వావ్ అనిపించే ప్రదర్శన చేశాడు. 41 ఏళ్ల వయస్సులో కేవలం 46 బంతుల్లోనే సెంచరీ బాది తనలో ఇంకా సత్తా ఉంది అనిపించాడు. ఇంటర్నేషనల్ క్రికెట్‌కు ఎప్పుడో గుడ్ బై చెప్పిన డుప్లెసిస్.. టీ20 లీగ్‌లలో మాత్రం కొనసాగుతున్నాడు. ఐపీఎల్ 2025లో ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున చివరిసారిగా ఆడిన ఈ లెజెండ్.. ఐపీఎల్ 2026కు ముందు ఐపీఎల్‌కు రిటైర్మెంట్ ఇస్తున్నట్లు ప్రకటించాడు. తాజాగా యూఎస్ఏ వేదికగా జరుగుతున్న మేజర్ లీగ్ టీ20లో చెన్నై సూపర్ కింగ్స్‌కి టెక్సాస్ సూపర్ కింగ్స్ తరఫున ప్రాతినిథ్యం వహిస్తున్నాడు. టెక్సాస్‌కి కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న ఫాఫ్ డుప్లెసిస్ మేజర్ లీగ్ 2026 తొలి మ్యాచ్‌లోనే సెంచరీ బాది జట్టుకు మరచిపోలేని విజయాన్ని అందించాడు. సియాటెల్ ఆర్కాస్‌తో జరిగిన మ్యాచ్‌లో 221 పరుగుల లక్ష్యాన్ని నాటౌట్‌గా నిలిచి ఛేదించాడు. మేజర్ లీగ్‌లో నాలుగు సెంచరీలు నమోదు చేసిన ఫాఫ్, ఈ లీగ్‌లో అత్యధిక సెంచరీలు చేసిన ఆటగాడిగా నిలిచాడు. డల్లాస్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో టెక్సాస్ సూపర్ కింగ్స్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన సియాటెల్ ఆర్కాస్ టెక్సాస్ బౌలర్లను ఉతికారేసింది. న్యూజిలాండ్ స్టార్ హిట్టర్ టిమ్ సైఫర్ట్ బౌండరీల మోత మోగించాడు. 66 బంతుల్లో ఎనిమిది ఫోర్లు, ఆరు సిక్సర్లతో 104 పరుగులు చేయగా.. షయాన్ జహంగీర్ 47 బంతుల్లో 3 ఫోర్లు, 7 సిక్సర్లతో 78 పరుగులు బాదాడు. ఆఖర్లో కెప్టెన్ మార్కస్ స్టాయినీస్ 3 బంతుల్లో 13 పరుగులు చేయడంతో సియాటెల్ 20 ఓవర్లలో కేవలం 2 వికెట్ల నష్టానికి 220 పరుగులు చేసింది. భారీ టార్గెట్‌తో బరిలోకి దిగిన రెండో బంతికే వికెట్ కోల్పోయింది. తెలుగు ఆటగాడు సాయితేజ ముక్కమల్ల తాను ఎదుర్కొన్న మొదటి బంతికే డకౌట్ అయ్యాడు. తొలి ఓవర్‌లోనే వికెట్ పడినప్పటికీ ఫాఫ్ డుప్లెసిస్ సియాటెల్ బౌలర్లకు చుక్కలు చూయించాడు. రీలీ రోస్సోతో కలిసి పవర్ ప్లేలోనే 89 పరుగులు రాబట్టాడు. 21 బంతుల్లో 7 ఫోర్లు, రెండు సిక్సర్లతో రోస్సో 49 పరుగులు చేసి అవుటయ్యాడు. ఆ వెంటనే మిలింద్ కుమార్, శుభమ్ రంజనే కూడా అవుటవ్వడంతో 165కే నాలుగు వికెట్లు కోల్పోయింది. వియాన్ ముల్డర్‌తో కలిసి ఫాఫ్ డుప్లెసిస్ మరో వికెట్ పడకుండా మ్యాచ్‌ని ఫినిష్ చేశాడు. 46 బంతుల్లో సెంచరీ చేసిన ఫాఫ్ 52 బంతుల్లో 9 ఫోర్లు, 7 సిక్సర్లతో 113 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ముల్డర్ కూడా 15 బంతుల్లో మూడు సిక్సర్లతో 31 పరుగులు చేశాడు. దాంతో టెక్సాస్ 18.3 ఓవర్లలోనే 221 పరుగుల లక్ష్యాన్ని ఛేదించి 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది.

# సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసు

## 22న విచారణకు రావాలని అల్లు అర్జున్‌కు సమన్లు

సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో టాలీవుడ్ సినీ నటుడు అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు సమన్లు జారీ చేసింది. జూన్ 22న సోమవారం వ్యక్తిగతంగా కోర్టు ఎదుట హాజరుకావాలని ఆదేశించింది. ఈ కేసులో అల్లు అర్జున్‌ను 11వ నిందితుడిగా చిక్కడపల్లి పోలీసులు చేర్చారు. సంధ్య థియేటర్ యాజమాన్యాన్ని 1 నుంచి 10వ నిందితులుగా పేర్కొన్నారు. మొత్తం 19 మందికి కోర్టు సమన్లు జారీ చేయగా, 23 మందిపై ఇప్పటికే పోలీసులు చార్జిషీట్ దాఖలు చేశారు. 2024 డిసెంబర్ 4న సంధ్య థియేటర్‌లో 'పుష్ప 2' ప్రీమియర్ సందర్భంగా తొక్కిసలాట చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఘటనలో రేవతి అనే మహిళ మృతి చెందగా, ఆమె కుమారుడు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడ్డాడు. అయితే ఈ కేసుకు సంబంధించి అల్లు అర్జున్ లీగల్ టీమ్ స్పందిస్తూ, సోమవారం జరిగే విచారణకు వ్యక్తిగతంగా హాజరుకావాలని నాంపల్లి కోర్టు సమన్లు జారీ చేసింది. ఈ విషయంపై త్వరలోనే మరిన్ని వివరాలు వెల్లడిస్తాం అని తెలిపింది. ఈ ఘటనకు సంబంధించిన వివిధ వ్యక్తులు, సంస్థల పాత్రలు, బాధ్యతలపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. సోమవారం జరగనున్న విచారణ ఈ కేసులో కీలక పరిణామంగా మారనుంది.



## తెలంగాణ ఫోక్ డాన్సర్ నాగదుర్గకు హీరోయిన్ ఛాన్స్

'కాపోళ్ల ఇంటికాడా', 'పేరుగల్ల పెద్దిరెడ్డి', 'దారి పొంటొతుండు' వంటి విలక్షణమైన జానపద గీతాలతో, తన అద్భుతమైన నృత్యంతో యూట్యూబ్‌లో మిలియన్ల కొద్దీ వ్యూస్ సొంతం చేసుకున్న ప్రముఖ ఫోక్ సింగర్, డాన్సర్ నాగదుర్గ టాలీవుడ్‌లో బంపర్ ఆఫర్ కొట్టేసింది. డిజిటల్ ప్లాట్‌ఫామ్‌పై తన మార్కు జానపద నృత్యాలతో సెన్సేషన్ సృష్టించిన ఈ తెలంగాణ జానపద కళాకారిణి, ఇప్పుడు ఏకంగా సిల్వర్ స్క్రీన్ పై హీరోయిన్‌గా అదృష్టాన్ని పరీక్షించుకోబోతోంది. ప్రముఖ క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ కి చెందిన 'సుకుమార్ రైటింగ్స్' మరియు సక్సెస్‌ఫుల్ ప్రొడ్యూసర్ బన్నీ వాస్ కి చెందిన 'బన్నీ వాస్ ప్రొడక్షన్స్' సంయుక్తంగా నిర్మిస్తున్న ఒక క్రేజీ ప్రాజెక్టులో నాగదుర్గకు హీరోయిన్‌గా లక్కీ ఛాన్స్ దక్కింది. ఈ సినిమాలో హీరోగా వైవిధ్యమైన పాత్రలతో టాలీవుడ్‌లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ప్రియదర్శి నటించబోతున్నాడు. ఈ సినిమాతో వంశీ రెడ్డి దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. ఇప్పటికే 'కలివి వనం' అనే ఓ విలక్షణమైన చిత్రంలో నటించిన నాగదుర్గ, ఆ తర్వాత తమిళంలోనూ ఓ క్రేజీ ప్రాజెక్ట్ లో నటించింది. ఇప్పుడు టాలీవుడ్ లోని మోస్ట్ సక్సెస్‌ఫుల్ బ్యానర్ల నిర్మాణంలో, ప్రియదర్శి సరసన లీడ్ రోల్ పొంది ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. నాగదుర్గ పల్లెటూరి నైపథ్యం, ఆమె సహజ సిద్ధమైన నటన, హావభావాలు ఈ చిత్రానికి ప్రధాన బలం కానున్నాయని తెలుస్తోంది.తెలంగాణ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా తెరకెక్కబోతున్నట్లు సమాచారం.





## బాలకృష్ణ మూవీలో కాజల్ అగర్వాల్

నందమూరి బాలకృష్ణ, మాస్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'ఎన్‌డికె111' నుంచి మేకర్స్ బిగ్ సర్‌ప్రైజ్ ఇచ్చారు. శుక్రవారం హీరోయిన్ కాజల్ అగర్వాల్ పుట్టినరోజు సందర్భంగా ఆమె ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేస్తూ చిత్రంలో కాజల్ హీరోయిన్‌గా నటిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. దీంతో గత కొన్ని వారాలుగా ఈ ప్రాజెక్ట్‌పై నెలకొన్న ఊహాగానాలకు ఫుల్‌స్టాప్ పడింది. తాజాగా విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో కాజల్ సింపుల్ చీరకట్టులో, కళ్లజోడు ధరించి అత్యంత గంభీరంగా కనిపించింది. కార్యాలయ వాతావరణంలో నిలబడి ఉన్న ఆమె లుక్‌లో సీరియస్‌నెస్, పవర్‌ఫుల్ వైబ్ స్పష్టంగా కనిపిస్తోంది. స్టార్ హీరోయిన్‌ను ఇలా డీ-గ్లామర్ లుక్‌లో చూపించడంతో పాత్రపై క్యూరియాసిటీ ఒక్కసారిగా పెరిగింది. పోస్టర్‌తో పాటు చిత్ర బృందం కాజల్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ, ఈ సినిమా ఆమె కెరీర్‌లో మరో మైలురాయిగా నిలుస్తుందని పేర్కొంది. 'భగవంత్ కేసరి' తర్వాత బాలకృష్ణ, కాజల్ కాంబినేషన్‌లో వస్తున్న రెండో చిత్రమిది. 'భగవంత్ కేసరి'లో కాజల్ పాత్రకు మంచి పేరు వచ్చిన సంగతి తెలిసిందే. అయితే 'ఎన్‌బికె111'లో మాత్రం ఆమె పూర్తి స్థాయి కథానాయికగా, కథను మలుపు తిప్పే కీలక పాత్రలో కనిపించనుందని ఫిల్మ్ నగర్ వర్గాలు చెబుతున్నాయి. యాక్షన్, ఎమోషన్‌ల మేళవింపుగా భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్ర షూటింగ్ ఇప్పటికే శరవేగంగా జరుగుతోంది.

# ధనుష్ తాజా చిత్రం ఓం

తమిళ స్టార్ నటుడు ధనుష్ 55వ చిత్రానికి సంబంధించిన క్రేజీ అప్‌డేట్ వచ్చేసింది. డి 55గా తెరకెక్కుతున్న ఈ పాన్ ఇండియా చిత్రానికి 'ఓం అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఫిక్స్ చేస్తూ, మేకర్స్ అదిరిపోయే గ్లింప్స్‌ను విడుదల చేశారు. దట్టమైన అడవులు, కొండల నడుమ సాగే ఇంటెన్స్ యాక్షన్ డ్రామాగా ఈ గ్లింప్స్ కట్ చేశారు. అమాయక గిరిజనులను సాయుధ బలగాలు చుట్టుముట్టగా, భయంతో ఉన్న వారంతా ఒక్కసారిగా 'అణ్ణా మలైయార్‌కు!' అని నినదించే సీన్ ఒళ్లు గగుర్పొడిచేలా ఉంది. ఆ వెంటనే వర్షం, పొగమంచు మధ్య చేతిలో తుపాకితో ధనుష్ వయలెంట్ అవతారంలో ఎంట్రీ ఇస్తాడు. తుపాకులు పట్టుకున్న బలగాలతో ఒంటిచేత్తో తలపడే యాక్షన్ సీక్వెన్స్‌లు సినిమాపై అంచనాలను ఆకాశానికి చేర్చాయి. ఈ చిత్రాన్ని మేకర్స్ మల్టీ-పార్ట్ సిరీస్‌గా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. 'అమరన్' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత వస్తున్న ప్రాజెక్ట్ కావడంతో 'ఓం'పై భారీ హైప్ నెలకొంది. ఈ చిత్రంలో ధనుష్‌తో పాటు మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి, టాలెంటెడ్ హీరోయిన్ సాయి పల్లవి, యంగ్ సెన్సేషన్ శ్రీలీల కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అయితే ఫస్ట్ స్ట్రయిక్‌లో కేవలం ధనుష్ యాక్షన్ పోర్షన్ మాత్రమే చూపించి, మమ్ముట్టి, సాయి పల్లవి లుక్స్‌ను సస్పెన్స్‌గా ఉంచారు. సాయి పల్లవి ఈ చిత్రంలో పోలీస్ ఆఫీసర్‌గా కనిపించనుందని టాక్. యంగ్ మ్యూజిక్ సెన్సేషన్ సాయి అభ్యంకర్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ గ్లింప్స్‌కు ప్రాణం పోసింది. వండర్‌బార్ ఫిలింస్, ఆర్‌టేక్ స్టూడియోస్ సంయుక్తంగా భారీ బ్జడెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ఈ చిత్రం అక్టోబర్ 16న ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది.



Printed, Published and Owned by : GUNDAGONI LINGAIAH and Printed at MANASA PRINTERS, H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001 . and Published at Manasa Publication H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001. Editor: GUNDAGONI LINGAIAH RNI.No. TELTEL/2013/58044. Cell : 9848457689. gundagoni@gmail.com CEO: KANDHULA VENKATARAMANA